వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 3, జనవరి 2025 | 16 పేజీలు

## లక్ష్యాలను నిర్దేశించుకొని అభివృద్ధిని వేగవంతం చేయాలి



16లో.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



# ఉపాధి హామీ పథకంలో.. జల సంరక్షణ పనులకు ప్రాధాన్యత



2లో..

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుతో ఎంతోమంది పేద కూలీలకు ఉపాధి కలుగుతుంది. 2005లో అప్పటి కేంద్ర ప్రభుత్వము ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. గ్రామాల్లో ప్రతి సంవత్సరం నూతన పనులు చేపడుతుండడంతో గ్రామాల్లో ప్రజలు, రైతుల సమస్యలు పరిష్కరించబడుతున్నాయి. పథకము సత్ఫలితాలను సాధిస్తుండడంతో కొత్త పనులకు శ్రీకారం చుడుతున్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, మార్చి నెలలో ఉపాధి పథకం కింద పనులు ప్రారంభమవుతాయి. వేసవి కాలం మొత్తం పనులు ముమ్మరంగా కొనసాగుతాయి. వర్షాకాలం ప్రారంభం కాగానే ఉపాధి పనులు నిలిపివేస్తారు. ఈ క్రమంలో గ్రామాల్లో వివిధ రకాల పనులు కూలీలతో చేయిస్తుండడంతో పరిష్కారం అవుతున్నాయి.

- వ్యవసాయ క్షేత్రాల్లో నీటి నిల్వ కుంటలు ఇంకుడు గుంతల నిర్మాణం
- భవిష్యత్తు తరాలకు మేలు జరిగేలా చర్యలు
- ప్రణాళికలు సిద్ధం చేసిన అధికారులు



## ఆదివాసీ సంఘాల ఆందోళనలతో... మేల్కొన్న విద్యాశాఖ...

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త, బలిపీఠం మీద గిరిజన విద్య అంటూ... డిసెంబర్ 31న వార్త దినపత్రికలో పతాక శీర్షికలో వచ్చిన కథనానికి జిల్లా అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది.ఆదివాసి సంఘాల ఆందోళనలతో ఏజెన్సీలో విద్యా వ్యవస్థ పై నిర్లక్ష్యపు నిద్రమత్తులో ఉన్న ఉన్న ఐటీడీఏ విద్యాశాఖ అధికార యంత్రాంగం ఆ వార్తతో ఒక్కసారిగా ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది.కలిపాక, ముత్తారం పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు వాగులు వంకల వెంట తిరుగుతున్న వైనంపై ఆదివాసి సంఘాలు ఐటీడీఏ విద్యాశాఖ పై సంధించిన అనేక ప్రశ్నలకు నేటికీ సమాధానమే లేదని అధికారుల తీరును దుయ్యబట్టిన వైనం పాఠకులకు వివిధమే.




## మాజీ ఎంపి బర్త్‌డేలో అధికార దుర్వినియోగం



2లో

- బస్టాండ్‌లో నాయకుల కార్ల పార్కింగ్
- బస్సులు నిలుపుటకు ఇబ్బందులు
- మున్సిపల్ ట్యాంకర్లతో నీళ్లు
- వృద్ధా... శివారు కాలనీల్లో నీటి ఘోస

మహబూబాబాద్,ప్రభాతవార్త: మహబూబాబాద్ బారాస జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎంపి జన్మదిన వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు హంగామా సృష్టించి అటు ప్రయాణికులకు, ప్రజలకు, ఇటు ఆర్టీసీ బస్సులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా మున్సిపల్ ట్యాంకర్లతో నీళ్లు తెప్పించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితె..

## నూతన ఒరవడికి శ్రీకారం

**జిల్లా సమగ్రాభివృద్ధిలో ప్రతిఒక్కరూ తోడ్పాటునందించాలి**
**జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : నూతన సంవత్సరంలో ప్రతిఒక్కరూ జిల్లా సమగ్రాభివృద్ధిలో తోడ్పాటునందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆకాంక్షించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ)...



16లో..

# ఆదివాసీ సంఘాల ఆందోళనలతో... మేల్కొన్న విద్యాశాఖ...

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఐటీడీఏ విద్యాశాఖ విభాగం అధికారులు ఆదివాసి సంఘాల ఆందోళనలతో మూడు రోజుల క్రితం నుండి కలిపాక,ముత్తారం పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పోరాటంను సామాజిక మాధ్యమాలలో, పలు పత్రికలలో ప్రచురణల ఫలితంగా ముత్తారం, కలిపాక గ్రామాల్లో ఉన్న గిరిజన ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులు వచ్చారని ఆ గ్రామాల ఆదివాసీలు తెలిపారు.ఆదివాసీ సంఘాల నాయకులు మా గ్రామాలకు వచ్చి అధికారులతో మాట్లాడడం వల్ల డిసెంబర్ 30 నుండి పాఠశాలకు ఉపాధ్యాయులు వస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. కలిపాక,ముత్తారం గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆదివాసీ సంఘాల నాయకులు గురువారం కలిపాక ముత్తారం పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు అయిన ఉయిక.శంకర్, పూనెం.సాయి, కొర్స.నర్సింహామూర్తి కి ధన్యవాదములు తెలిపారు..



**బడి మొత్తం గడ్డితో అడవిలాగా ఉంది కలిపాక... కుంజ బాలమ్మ**

దసరా నెల నుండి టీచర్ రావడం లేదు.పిల్లలకు చదువు చెప్పేటోళ్ళు లేక పొలాల్లో ఆడుకుంటున్నారు.బడి మొత్తం గడ్డితో అడవిలాగా ఉంది. మేము నాగారం లో ఉన్న సార్లకు ఎన్నిసార్లు చెప్పిన పంతుల్ని పంపలేదు. ఆదివాసీ సంఘాల లోల్లు వచ్చి చూసి మాతో మాట్లాడి వెళ్లిన తర్వాతే మాకు రెండు రోజుల నుండి పంతులు వస్తున్నాడు. ఆదివాసీ సంఘాల వాళ్ళకి ఎప్పటికి రుణపడి ఉంటాము..

**ఆదివాసీ సంఘాలకు కృతజ్ఞతలు. బాడిశ ఎడమయ్య ముత్తారం..**



మా ఊర్లో ఐటీడీఏ బడి ఉంది. పిల్లలు ఉన్నారు. కానీ బడి చెప్పే సార్ లేదు. ఏటూరునాగారం పి ఓ మేడం కి చాలా సార్లు చెప్పినం. కానీ సార్ ని పంపలేదు. మా పిల్లలకు చదువు రావడం లేదు. ఆదివాసీ సంఘాల వాళ్ళు వచ్చి మా సమస్య అడిగి తెలుసుకొని వెళ్లిన తర్వాత రెండు రోజుల నుండి మా బడికి సార్ వస్తున్నాడు. ఆదివాసీ సంఘాలకు మేము కృతజ్ఞతలు తెలుపుతున్నాము..

**ప్రతిరోజూ టీచర్ వస్తే మా పిల్లకు చదువు వస్తది. తాటి సరోజినీ ముత్తారం...**



మా ఊరు పేరు ముత్తారం. ఊర్లో బడి ఉన్నది. పిల్లలు 32 మంది ఉన్నారు. మా ఊర్లో ఉన్న మేడం ట్రాన్స్ఫర్ అయి వెళ్ళిపోయింది. అప్పటి నుండి మాకు టీచర్ రావడం లేదు. మేడం కూడా రోజూ వచ్చేది కాదు. అప్పుడప్పుడు వచ్చేది. తర్వాత మా ఊరు బడి మూత పడ్డది. చదువు చెప్పడానికి ఎవరు లేరు. ఆదివాసీ సంఘాల వారు వచ్చి మా సమస్యను పరిష్కరించారు. ఇప్పుడు సార్ వస్తున్నాడు.. ప్రతిరోజూ టీచర్ వస్తే మా పిల్లకు చదువు వస్తది. సార్ ని రోజూ పంచండి..

# ఉపాధి పథకంలో.. జల సంరక్షణ పనులకు ప్రాధాన్యత

మొదటిపేజీ తరువాయి

పనులు ప్రారంభించే ముందు గ్రామసభలు నిర్వహించి ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నత అధికారులకు అనుమతి నిమిత్తం ప్రతిపాదనలు పంపి ఆ తర్వాత పనులు మంజూరు కాగానే ఒక్కటొక్కటిగా గ్రామాల్లో చేపట్టడం సర్వసాధారణం. జాబ్ కార్డు కలిగిన కూలీలంతా ఈ పనుల్లో భాగస్వామ్యమై ప్రభుత్వము నిర్ణయించిన నిబంధనల ప్రకారం వేతనాలను పొందుతున్నారు. ప్రతి సంవత్సరం కొత్త పనులు చేపడుతున్న మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కొత్త పనులు చేపట్టేందుకు అధికారులు నిర్ణయించారు. జల సంరక్షణ పథకంలో భాగంగా గ్రామాల్లోని కూలీలతో పలు పనులు చేపట్టేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

ఈ మేరకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. జిల్లా వ్యాప్తంగా 202526 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనులపై గ్రామ సభలు కూడా పూర్తి చేశారు. గ్రామ సభల్లో చేపట్టే పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరుకు అధికారులకు పంపారు. ఈ నేపథ్యంలో భూగర్భ జల సంరక్షణ పనులకు అధిక ప్రాధాన్యత ఇచ్చేలా ప్రణాళికలను అధికారులు సిద్ధం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1688 గ్రామపంచాయతీలు ఉండగా అందులో వరంగల్ జిల్లా లో 323 గ్రామపంచాయతీలు, హనుమకొండ జిల్లాలో 208 గ్రామపంచాయతీలు, జనగామ జిల్లాలో 281 గ్రామపంచాయతీలు భూపాలపల్లి జిల్లాలో 241 గ్రామపంచాయతీలు మహబూబాద్ జిల్లాలో 461 గ్రామపంచాయతీ ,ములుగు జిల్లాలో 174 పంచాయితీలు కలిగి ఉన్నది అయితే వరంగల్ జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 93687 జాబ్ కార్డులు, హనుమకొండ జిల్లాలో 71,321 జాబ్ కార్డులు, జనగామ జిల్లాలో 94,401 జాబ్ కార్డులు భూపాలపల్లి జిల్లాలో 89703 జాబ్ కార్డులు, మహబూబాద్ జిల్లాలో 1,80, 701 జాబ్ కార్డులు ములుగు జిల్లాలో 64372 జాబ్ కార్డులు కలిగి ఉండి జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్నారు.

నీటిని పొదుపు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. వేసవిలో భూగర్భ నీటిమట్టం అడుగంటుతుంది. దీంతో తాగు సాగునీటి సమస్య ఏర్పడుతుంది. బోర్లు, బావుల్లో కూడా నీటిమట్టం అడుగంటడంతో తాగునీటి సమస్య ప్రజలు ఎదుర్కొంటున్నారు. తాగునీటి సమస్య నుండి ప్రజలను గట్టెక్కించేందుకుగాను కేంద్ర ప్రభుత్వం జల సంరక్షణ పథకాన్ని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అమలు చేసేందుకు నిర్ణయించి మార్గదర్శకాలను సైతం జారీ చేసింది. ఇప్పటికే గ్రామాలు, పట్టణాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం చేస్తున్నారు. నీరు రోడ్లపై వృథాగా ప్రవహించకుండా ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. అంతేకాకుండా వర్షపు నీరు ఇంకుడు గుంతల్లో ఇంకిపోవడంతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో వ్యవసాయ క్షేత్రాల్లో కూడా నీటి నిల్వ కుంటలు నిర్మించేందుకు జల సంరక్షణ పథకం కింద అమలు చేయనున్నారు. ఈ సంవత్సరం నీటి నిల్వ కుంటలు చేపట్టనున్నారు. ఈ మేరకు అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.

అంతేకాకుండా చేతిపంపుల వద్ద గృహాల్లో వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణం చేసేందుకు నిర్ణయించారు. ఖాళీ స్థలాల్లో చిన్నచిన్న కందకాల నిర్మాణము చేపట్టనున్నారు. అవసరమైన ప్రాంతాల్లో చిన్న కుంటలు నిర్మించనున్నారు. ఈ పనుల్లో ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తూ సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు. ఉపాధి పథకం కింద చేపట్టే ఈ పనులు భావితరాలకు ఉపయోగపడేలా ఉండాలని అధికారులు భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ప్రయోజనం కలగాలని ఉద్దేశంతో ఈ ఏడాది కొత్త పనులకు శ్రీకారం చుట్టింది. వర్షపు నీటిని వృధా కానివ్వకుండా నిల్వ చేసేందుకు చేస్తున్న కృషిలో భాగంగానే కొత్త పనులు ప్రారంభిస్తున్నారు. జల సంరక్షణ పథకంలో భాగంగా తెలంగాణ సంబరాల సందర్భంగా పనులను అధికారులు కేటాయించారు. ఒక్కొక్క మండలానికి ఐదు ఫారం ఫండ్స్, ఒక్కొక్క మండలానికి రెండు చొప్పున బోర్వెల్ రీఛార్జి స్ట్రక్చర్స్, మండలానికి ఒక చెక్ డ్యాం, మండలానికి రెండు చొప్పున రాకు ఫిల్ డ్యాములు, మండలానికి ఒకటి చొప్పున ఓపెన్ వెల్ కేటాయించారు. వీటిని నిర్మాణానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.

కేటాయించిన పనులన్నీ పూర్తిచేసేలా అధికారులు, ఉపాధి సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. ఆయా జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లు , ఉపాధి పథక సిబ్బంది సమావేశాలు నిర్వహిస్తూ ఈజీఎస్ పనులు సత్వరమే చేపట్టి పూర్తిగా వినియోగించాలని సూచిస్తున్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పారదర్శకత ఉండాలని సూచిస్తున్నారు. క్షేత్రస్థాయిలో కూడా అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొత్త పనులు చేపడుతుండడంతో గ్రామాలకు మహర్దశ కలగడంతో పాటు ఎంతోమంది కూలీలకు ఉపాధి కలుగుతుంది.

# మాజీ ఎంపి బర్త్డేలో అధికార దుర్వినియోగం




మొదటిపేజీ తరువాయి

మానుకోట మాజీ పార్లమెంట్ సభ్యులు తన జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిత్యం రద్దీగా ఉండే జిల్లాకేంద్రంలోని కొత్తబజార్ తొర్రూరు బస్టాండ్ సెంటర్ను తన కార్యక్రమానికి వినియోగించుకొని నాయకులు, కార్యకర్తలు వాహనాలు, ఫ్లెక్సీలతో హోరెత్తించి ప్రజల రవాణా సౌకర్యానికి తీవ్ర ఆటంకం కల్గించారు. అంతేగాకుండా నాయకులు, వారి మంది మదాదులు తమ వాహనాలను తీసుకొచ్చి బస్టాండ్ సెంటర్లోనే పెట్టడంతో నిత్యం బస్సులు ఆగే స్థలం ఖాళీ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడడమే కాకుండా పొట్టకూటి కోసం రోజు కూరగాయలు విక్రయించే చిరువ్యాపారులు వారిని ఖాళీ చేపించి మరీ బర్త్డే వేడుకలు నిర్వహించారు. ఒ పక్క నీటికి కటకట ఏర్పడి త్రాగడానికి బుక్కెడు నీరు లేక మున్సిపాలిటి పరిధిలోని శివారు కాలనీల్లో ఇబ్బందులకు గురవుతుంటే మున్సిపల్ అధికారులు ఈ కార్యక్రమానికి నీళ్లు ఇవ్వడం గమనార్హం. ప్రభుత్వ కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాల్సిన మున్సిపల్ వాటర్ ట్యాంకును ప్రైవేట్ వేడుకకు ఎలా ఇచ్చారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారం ఉన్నప్పుడు వారి హవా నడిచింది. అధికారం పోయినా వారి హవానే నడుస్తుందంటూ ప్రజలు గుసగుసలు పోతున్నారు. ఏది ఏమైనా ఇలాంటి వేడుకలకు ప్రభుత్వ అధికారుల ఉదాసీనతే కారణంగా అనిపిస్తుంది. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా సంబందిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**మున్సిపల్ పర్మిషన్ లేకుండా వేడుకకు ట్యాంకర్లు: మున్సిపల్ కమీషనర్ నోముల రవీందర్ వివరణ:**

ప్రభుత్వ కార్యక్రమాలకు మాత్రమే నీటి ట్యాంకర్లను అనుమతిస్తామని మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ తెలిపారు. మాజీ ఎంపి జన్మదిన వేడుకల్లో వినియోగించిన ట్యాంకర్లు ఎటువంటి అనుమతి తీసుకోలేదని ఈ సంఘటనపై విచారణ చేపడుతామని వార్త ప్రతినిధికి తెలిపారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**పర్వతగిరి, జనవరి 2, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన సెంట్రింగ్ కార్మికుడు మహమ్మద్ అలీసాబ్ 10 రోజుల క్రితం మృతిచెందగా అతని భార్య అఫ్జల్ బికి తోటి సెంట్రింగ్ కార్మికులు మిల్లర్ కార్మికులు గురువారం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మహవ మ్మద్అలీ పాషాకు సొంత ఇల్లు లేదని సమీన్, కమీన్ ఇద్దరు ఆడపిల్లలు అయినందున వారి కుటుంబానికి ఎవరైనా దాతలు సాయం చేయాలని ప్రభుత్వం నుంచి సాయం అందేలా ఆఫీసర్లు చూడాలని తోటి కార్మికులు కోరారు.

# మహిళా ఇంజనీరింగ్ కళాశాల గోడపత్రిక ఆవిష్కరణ

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 2 ప్రభాతవార్త :**



కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఈనెల 4వ తేది ఉదయం 10గంటలకు, విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాల సెమి నార్హాల్ లో నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భిక్షాలు గురువారం ఒకప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా దీనికి సంబందించిన గోడపత్రికను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. 2017 నుంచి 2024 వరకు బి.టెక్ పూర్తీ చేసిన విద్యార్థినిలు ఈ సమ్మేళనంలో పాల్గొనవచ్చునని, ప్రిన్సిపాల్ డాక్టర్ కే. భిక్షాలు అధ్యక్షతన జరుగు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్రెడ్డి, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎం. వేణుగోపాల్రెడ్డి, కన్వీనర్ పి.వి. వైష్ణవి విచ్చేస్తారని ఆప్రకటనలో తెలిపారు.

# రైతుల ఆర్థికాభివృద్ధికి నూతన సహకార సంఘాల ఏర్పాటు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-నూతన సహకార సంఘాల ఏర్పాటుపై అభిప్రాయ సేకరణ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నూతన ప్రాథమిక సహకార సంఘాల ఏర్పాటుపై సహకార శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన గురువారం ఐడిఓసీ సమావేశపు హాలులో సహకార సంఘాల అధ్యక్షులు, సిఈఓలు, బ్యాంకర్‌లతో అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో ప్రాథమిక సహకార సంఘాల ప్రాధాన్యత, వాటి ద్వారా చిన్న, సన్నకారు రైతులకు, చిన్న వ్యాపారస్థులకు ఇతర వర్గాలకు అందిస్తున్న సేవలపై చర్చ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..రైతులు ఆర్థికాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన సహకార సంఘాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అందరు రైతులకు సహకార సంఘాల సేవలు అందాలనే ప్రభుత్వ మార్గదర్శకాల పారామీటర్ల మేరకు సలహాలు, సూచనలు స్వీకరించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు తెలిపారు. రైతులకు అందుబాటులో సహకార సంఘాలు ఉండాలన్న ఆదేశాల మేరకు సహకార సంఘాల ఆర్థిక పరిస్థితులు, రైతుల నమోదు ప్రామాణికంగా తీసుకోవాలని సహకార సంఘాల అధ్యక్షులు సూచించారు. వ్యవసాయాభివృద్ధి మరియు ఉత్పత్తి పెంపొందించే దిశగా పటిష్టమైన ప్రణాళికను అమలు పరుచడం లక్ష్యంగా నూతన సంఘాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో పలు కీలక సూచనలు, సిఫార్సులు ఇచ్చారని, వాటిని విశ్లేషించి తగిన చర్యలు తీసుకునే విషయమై సంబంధిత శాఖల అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సహకార అధికారిని ఆదేశించారు. సమావేశంలో సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయాధికారి విజయ భాస్కర్, ఎల్డిఎం తిరుపతి, నాబార్డు ఏజిఎం రవికుమార్, సహకార సంఘాల అధ్యక్షులు, సీఈఓలు, బ్యాంకర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఆర్బిట్రేషన్ ద్వారా పరిహారం చెల్లింపు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



మంచిర్యాల నుండి వరంగల్ వరకు వయా భూపాలపల్లి మీదుగా నిర్వహించనున్న జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి భూములు కోల్పోయిన రైతులకు ఆర్బిట్రేషన్ ద్వారా పరిహారం చెల్లించనున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ మంగిలాల్, భూసేకరణ విభాగం పర్యవేక్షకులు మురళీధర్, టేకుమట్ల, మొగుళ్లపల్లి, చిట్యాల తహశీల్దార్‌లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఆర్బిట్రేషన్ ద్వారా రైతుల అభీష్టం మేరకు మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆర్బిట్రేషన్ ద్వారా సంబంధిత రైతులకు పరిహారం చెల్లింపుకు జాతీయ రహదారుల శాఖ ద్వారా నిధులు మంజూరు అయ్యాయని, ఆర్డీఓ ద్వారా చెల్లింపు చేయనున్నట్లు తెలిపారు. అభ్యంతరాలున్న రైతులు జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేయాలని ఆయన సూచించారు. ఇతర గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించి పరిహారపు ధర నిర్ణయించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## సివిల్ సప్లై హమాలీల జివో అమలు చేయాలి

*మరిపెడ,జనవరి2,ప్రభాతవార్త:*

సివిల్ సప్లై హమాలీల రేట్ల జీవో ఎడాది కావోస్తుందని వెంటనే అమలు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం యూనియన్ మండలశాఖ ఆధ్వర్యంలో గోదాం ముందు జరిగే నిరవదిక సమ్మెను ఆయన సందర్శించి మద్ధతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి రెండు సంవత్సరాలకు ఒసారి రేట్లను తప్పనిసరిగా పెంచాలనే జీవోను పెంచకుండా రెండు సంవత్సరాలు గడిచిపోయాయని, మూడవ సంవత్సరం వచ్చినా ఎన్నిసార్లు విన్నవించినా ప్రభుత్వం పెడచెవిన పెడుతుందన్నారు. దీంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. 410జీవో ప్రకారం నాల్గొవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. వెంటనే ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రషీద్, తురక రమేష్, నారాయణ, యాకన్న, వెంకన్న, రమేష్, వెంకన్న, కార్తీక్, వెంకటేష్, రమేష్, హన్మంతు, వీరన్న, మధు తదితరులు పాల్గొన్నారు.




## పదోతరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాదించాలి

**-జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి**

*మహబూబాబాద్ రూరల్,జనవరి2,ప్రభాతవార్త:*



త్వరలో జరుగబోయే పదొవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ ప్రభుత్వ, జిల్లాపరిషత్, కేజీబివి, మోడల్ స్కూల్స్ లో స్పెషల్ రివిజన్ టెస్టులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు విద్యార్థులు వందశాతం హాజరయ్యేలా చూడాలన్నారు. లిటిల్ టీచర్ కాన్సెప్ట్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు దాతల ద్వారా స్టడీ మెటీరియల్ అందేలా ప్రొత్సహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల ప్రగతి మెరుగు పడే విధంగా విద్యార్థులను దత్తత తీసుకొని వెకప్‌కాల్స్ నిర్వహిస్తూ ప్రతిక్షణం వారికి తగిన సూచనలు, సలహాలు ఇస్తూ అభ్యసనం మెరుగుపడే విధంగా చూడాలన్నారు. పరీక్షలు సమీపిస్తు ఒడడంతో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తప్పనిసరిగా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక జిపిఏ సాదించే విధంగా విద్యార్థులను సిద్దం చేయాలని కోరారు.

## మాజీప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్‌కు ఘననివాళ్ళు

*గార్ల, జనవరి2 ప్రభాతవార్త:*



భారతదేశ మాజీప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్‌కు మండల కాంగ్రెస్‌పార్టి ఆద్వర్యంలో ఘనంగా నివాళ్ళు అర్పించారు. తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, పిసిసి అద్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్,ల ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రకటించిన ఏడురోజుల సంతాపదినాలలో భాగంగా గురువారం కాంగ్రెస్‌పార్టి మండల కార్యనిర్వాహక అద్యక్షులు తాళ్ళపల్లి కృష్ణగౌడ్, మాజీఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్, శ్రీశక్తి జాతీయఅవార్డు గ్రహిత శంషాద్‌బేగం,లు ఏర్పాటు చేసిన మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్దాంజలీ ఘటించి ఘనంగా నివాళ్ళు అర్పించారు. దేశప్రధానిగా మన్మోహన్‌సింగ్ దేశంలో ప్రవేశపెట్టి అమలుచేసిన ఆర్ధిక సంస్కరణలు, దేశసేవలను ఎన్నటికి మరువవదని, ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్‌నాయకులు బాణోత్ హథీరాంనాయక్, దీకొండరాము, జర్పుల పృద్విరాజ్‌నాయక్, బాదావత్ రవి, కోలాకుమార్‌గౌడ్, యూత్‌కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ యాకూబ్‌పాష, నియోజకవర్గ నాయకులు బాబులాల్‌నాయక్, రామ్‌కుమార్, సర్వేశ్‌నాయక్, మాణిక్యంనాయక్, లింగాల జెన్నయ్య, భీముడునాయక్, విట్టల్‌నాయక్, తదితరులున్నారు.

## ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-రోడ్డు భద్రతా మాసోత్సవం గోడ ప్రతుల ఆవిష్కరణ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2025 గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఈనెల 31వరకు నెలరోజుల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈమాసోత్సవం నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి, ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాడటమని ఆయన స్పష్టం చేశారు. భద్రతా వారోత్సవాలల్లో భాగంగా ప్రజలలో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచడం, పాఠశాలలు, కళాశాలల్లో చిత్రలేఖన, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రతా శిక్షణలో భాగంగా వాహన డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రదర్శనలు నిర్వహించడం, సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాలకు రవాణాపై ప్రచార యాత్రలు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో భాగస్వాములుగా మారాలని కలెక్టర్ సూచించారు. ప్రతి వ్యక్తి రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా సమాజానికి మేలు చేసిన వాళ్లం అవుతామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని, డిఆర్డీఓ నరేష్ పాల్గొన్నారు.

## సింగు సత్తెమ్మ కుటుంబ సభ్యులకు పరామర్శ

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి2,ప్రభాతవార్త:*



స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం ప్రతినిధి సింగు రమేష్ మాతృమూర్తి సింగు సత్యమ్మ అనారోగ్యంతో మరణించగా గురువారం స్వాతంత్ర్య సమరయోధుల వారుసల సంఘం ఆలిండియా కార్యదర్శి రాంపిల్ల జయప్రకాష్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఆశయం కోసం పోరాడి అమరులైయ్యారో వారి ఆశయ సాధన కోసం సమరయోధుల వారసులు ముందుకు సా గాలన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వతంత్ర్య సమరయోధుల కుటుంబాలను గుర్తించి అన్ని రకాలుగా ఆదుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు సంఘం కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ రవీంద్రగుప్తా, చిలుకపల్లి ముత్తిలింగం, చిదిరాల శరత్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి జైభీమ్ జైసంవిధాన్ అభియాన్ ర్యాలీని జయప్రదం చేయండి

*గార్ల, జనవరి2 ప్రభాతవార్త:*

ఏఐసిసి పిలుపులో భాగంగా శుక్రవారం మండల కాంగ్రెస్‌పార్టి ఆద్వర్యంలో నిర్వహించనున్న జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ అభియాన్ రాలీని జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్‌పార్టి అద్యక్షులు ధనియాకుల రామారావు గురువారం ఒకప్రకటనలో కోరారు. మండల కాంగ్రెస్‌పార్టి ఆద్వర్యంలో నిర్వహించనున్న జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ అభియాన్ ర్యాలీ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్యఅతిథులుగా పాల్గొని ర్యాలీని ప్రారంభించనున్నారని, మండలకాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టి అనుబంధ సంఘాలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# కాటారం వార్త

# వర్గీకరణకు సబ్బండ వర్గాల మద్ధతు

-రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను అమలు చేయాల్సిందే

-ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి

మహదేవపూర్, జనవరి 2, ప్రభాతవార్త

లక్ష డప్పులు వేల గొంతుకలు వర్గీకరణకు సబ్బండ వర్గాల మద్దతు ఉందని ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించగా ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో లక్ష డప్పులు వేల గొంతుల మహ ప్రదర్శన ఫిబ్రవరి 7న హైదరాబాద్ కేంద్రంగా



జరుగబోతుందని తెలిపారు. అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవడానికి కళాకారుల యాత్ర జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో ఈనెల 7న ప్రారంభం కాబోతుందని, మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ కుల సంఘాల నాయకులు వర్గీకరణ జరగాలని కోరుకునే ప్రతి బిడ్డ ఇంటికి తాళం వేసి చంకన డప్పు వేసుకొని కళాకారుల సన్మాహక యాత్రకు హాజరై విజయవంతం చేయాలని పిలువునిచ్చారు. కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పి భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గాజుల భిక్షపతి మాదిగ, జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య, తూటిచర్ల దుర్గయ్య మాదిగ, మహదేవపూర్ మండల ఎంఎస్పి అధ్యక్షులు జిల్లెల్ల నాగరాజు, మల్హర్‌రావు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ, కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మెంతెన చిరంజీవి మాదిగ, కాటారం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాజబాబు మాదిగ, పత్తి మల్లేష్ మాదిగ, మహదేవపూర్ మండల బేడ బుడగ జంగాల రాజయ్య, లింగాల నిఖిల్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి చింతకుంట సదానందం, యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతకుంట రాము, మండల ఉపాధ్యక్షులు అంబాల వెంకటేష్, మండల కార్యదర్శి అంబాల బాలమల్లు, ఎంఎస్పీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేసినట్లు తెలిపారు.

## సివిల్ సర్వీసెస్ కబడ్డీ పోటీలకు పోలం రాజేందర్

మహముత్తారం, జనవరి 2, ప్రభాతవార్త



నేటి నుండి జనవరి 8వ తేదీ వరకు ఢిల్లీలో నిర్వహించనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు పోలం రవీందర్ ఎంపికైనట్లు గురువారం ప్రకటించారు. ప్రస్తుతం పోలం రవీందర్ హైదరాబాద్‌లోని పోస్టల్ డిపార్ట్మెంట్‌లో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు జనరల్ పోస్ట్ ఆఫీసన చీఫ్ పోస్ట్ మాస్టర్ వై.ప్రసాద్, కబడ్డీ కోచ్ వెంకటేష్ గౌడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా సెక్రటరీ పందుగ శ్రీనివాస్ యాదవ్‌లు అభినందించినట్లు తెలిపారు.

## 4నుండి ట్రస్మా సబ్ డివిజన్ స్థాయి క్రీడోత్సవాలు

-ట్రస్మా ఏరియా కమిటీ అధ్యక్షులు కొట్టె శ్రీశైలం

-బహుమతి కార్యక్రమంకు రానున్న మంత్రి శ్రీధర్‌బాబు

కాటారం, జనవరి 2, ప్రభాతవార్త



ఈనెల 4, 5వ తేదీల్లో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ట్రస్మా కాటారం ఏరియా కమిటీ అధ్యక్షులు కొట్టె శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ రావు, ఉపాధ్యక్షులు కార్తీక్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో సబ్ డివిజన్ పరిధిలోని 19పాఠశాలల 110జట్లు కోకో, కబడ్డీ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. క్రీడల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి 5వ తేదీ ఆదివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరౌతున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం ప్రారంభమయ్యే క్రీడోత్సవాలలో ఉదయం 8గంటలకు కాటారం మండలకేంద్రంలో క్రీడాజ్యోతి పురవీధుల్లో ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, క్రీడాభిమానులు హాజరుకావాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మహదేవపూర్, జనవరి 2, ప్రభాతవార్త

33కేవి విద్యుత్ లైను మరమ్మతుల దృష్ట్యా పెద్దంపేట సబ్‌స్టేషన్ పరిధిలోని అంబట్‌పల్లి, పెద్దంపేట గ్రామ విద్యుత్ వినియోగదారులకు నేడు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని మహదేవపూర్ విద్యుత్ అధికారులు గురువారం ప్రకటనలో తెలిపారు. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

## 4న లూయిస్ బ్రెయిలి జన్మదినోత్సవ వేడుకలు

జనగామ టౌన్, జనవరి 2 ప్రభాతవార్త :

జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రధాన సమావేశపుహాల్‌లో జిల్లా మహిళ శిశు సంక్షేమం, దివ్యంగుల సంక్షేమం, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన లూయిస్ బ్రెయిలి 216వ జన్మదినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నందున అంధ దివ్యంగులు తప్పనిసరిగా పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శాఖ అధికారిణి ఫ్లోరెన్స్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మైక్రో ఫైనాన్స్ బాధతో తల్లి తండ్రిని కోల్పోయిన పిల్లలకు ఆర్థిక సహాయం

భూపాలపల్లి రూరల్, జనవరి 2, ప్రభాతవార్త:



మైక్రో ఫైనాన్స్ సంస్థల లో లోన్ తీసుకున్న కుటుంబం ఆ ఫైనాన్స్ డబ్బులు తిరిగి టైం కు ఇవ్వకపోవడంతో మైక్రో ఫైనాన్స్ వారి వేధింపుల కు గురి చేయడంతో భార్యాభర్తలు ఇద్దరు ఆత్మహత్య చేసుకొని చనిపోయారు .. వారికి ఇద్దరు పిల్లలు కాగా వారు అనాధలుగా మారారు విషయం తెలుసుకున్న జయశంకర్ ఫౌండేషన్ వారు భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ గ్రామంలో నీ వారి ఇంటికి వెళ్ళి ఆనాద పిల్లలకు మన ధైర్యాన్ని కల్పించి ఆ పిల్లల చదువు బాధ్యతలు పూర్తిగా మేమే తీసుకుంటామని వారికి అండగా ఉంటామని తెలియజేశారు ఈ క్రమంలో వారి తల్లిదండ్రుల దశదినకర్మకు 25 కేజీల బియ్యం మరియు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మైక్రో ఫైనాన్స్ బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తీన్మార్ మల్లన్న టీం

భూపాలపల్లి రూరల్, జనవరి 2, ప్రభాతవార్త:



ఇటీవల మైక్రో ఫైనాన్స్ అప్పుల బాధలతో మరణించిన కుటుంబాన్ని గురువారం తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మరియు టీం సభ్యులు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమలాపూర్ గ్రామంలో బానోతు దేవేందర్ మరియు వారి భార్య ప్రైవేట్ ఫైనాన్స్ బ్యాంకుల వేధింపులకు పది రోజుల క్రమంలోనే భార్యాభర్తలు ఇద్దరు ఆత్మహత్య చేసుకొని మరణించడం జరిగిందని వారికి ఇద్దరు పిల్లలు వారు అనాధలు అవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, అందుకు తీన్మార్ మల్లన్న వారితో వీడియో కాల్ లో మాట్లాడి నేను మీకు అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగిందని ఆరు ప్రైవేట్ బ్యాంకు ల లో చిన్న మొత్తంలో డబ్బులు ఇచ్చి పెద్ద మొత్తంలో వడ్డీలు తీసుకుంటూ మహిళలే లక్ష్యంగా మైక్రో ఫైనాన్స్ డబ్బులు ఇస్తూ డబ్బులు కట్టలేని స్థితిలో వేధింపులకు గురి చేస్తున్నారని వారి వేధింపులు తాడు లేక చాలా కుటుంబాలు ఆగమవుతున్నాయని ఇలాంటి చర్యలు తీన్మార్ మల్లన్న టీం సహించేది లేదని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి వారిని నమ్మి ప్రజలు మోసపోవద్దని రవి పటేల్ మాట్లాడారు. మైక్రో ఫైనాన్స్ ఇన్ కేర్ బంధన్ ఫైనాన్స్ అనే ఈ కంపెనీలు పల్లెల ప్రాంతాన గ్రామాలలో సామాన్య ప్రజలను టార్గెట్ గా చేసుకొని ప్రజలను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రజలు నష్టపోకుండా సంబంధిత అధికారులు వారిని కట్టడి చేయాల్సిందిగా ఈ సందర్భంగా కోరారు.. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు అందజేయాలి

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

భూపాలపల్లి టౌన్, జనవరి 2, ప్రభాతవార్త:



భూపాల్ పల్లి మున్సిపాలిటీ లోని పేదలకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పట్టాలను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బి ఆర్ ఎస్ అర్బన్ అధ్యక్షులు కటుకం జనార్ధన్ పటేల్ గురువారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో తెలిపారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేద ప్రజలకు నిర్మించి కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను తక్షణమే లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే మొండివైఖరి నిరసిస్తూ శుక్రవారం అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్, వార్డు అధ్యక్షులు, జాగృతి మరియు గణరాజ్ యువసేన కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా తెలిపారు.

## సింగరేణి ఓసి3 పనులను అడ్డుకున్న భూ నిర్వాసితుడు

గణపురం జనవరి 2 ప్రభాతవార్త

మండలంలోని బస్వరాజుపల్లి శివారులో సింగరేణి ఓసి 3 పనులను భూ నిర్వాసితుడు అడ్డుకోవడంతో కొన్ని గంటలపాటు వాహనాలు నిలిచిపోయాయి. సింగరేణి ఓసి త్రీ భూ నిర్వాసితులు మారేపల్లి తిరుపతిరెడ్డి వివరాల మేరకు.. ధర్మారావుపేట శివారులోని సర్వే నెంబర్ 318/23 లో 7ఎకరాల 20 గుంటల వ్యవసాయ భూమిలో 4 ఎకరాల భూమికి సింగరేణి అధికారులు డబ్బులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంజాయ్ మెంట్, డిఎన్ లో తన పేరు వచ్చినప్పటికీ డబ్బులు వేయకుండా అధికారులు తిప్పుకుంటున్నారని తెలిపారు. 4 సంవత్సరాల గా ఆర్డీవో కార్యాలయం ,సింగరేణి అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ అధికారులు తన సమస్యను పరిష్కరించకుండా సింగరేణి అధికారులు తన వ్యవసాయ భూమిలో ఉన్నటువంటి విద్యుత్ తీగలు, బోరు మోటర్లు తొలగించి కనీసం నీటి వసతి లేకుండా ఇబ్బందులు పెడుతున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు పట్టించుకోకపోవడంతో ఓసి త్రీ పనులను రెండు రోజులు అడ్డుకోవడం జరిగిందని , ఇప్పటికైనా సింగరేణి, రెవెన్యూ అధికారులు తన సమస్యను పరిష్కరించాలని భూ నిర్వాసితుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమల రాజయ్య, ప్రభాకర్ రెడ్డి, దోమల ఓదెలు, భాష బోయిన రవి, కొమరయ్య, భాస్కర్, అనిల్ ,రవీందర్ తదితర రైతులు పాల్గొన్నారు

# వరంగల్ వన్ డిపోలో జాతీయ రోడ్డు భద్రత సదస్సు

*జనవరి 2, ప్రభాతవార్త బాలసముద్రం*

:వరంగల్ రీజియన్ పరిధిలో జాతీయ రోడ్డు భద్రత సదస్సు 01.01.2025 నుండి 31.01.2025 వరకు జరుగుచున్న సందర్భంగా వరంగల్ వన్ డిపో నందు తేదీ 01.01.2025 అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా బుధవారం వరంగల్ 1 డిపోలో జరిగిన కార్యక్రమానికి శ్రీ డి విజయభాను, రీజినల్ మేనేజర్ వరంగల్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లను ఉద్దేశించి ముఖ్య అతిథి రీజినల్ మేనేజర్ గారు మాట్లాడుతూ ఆర్టీసీ సురక్షిత ప్రయాణానికి చిరునామా అని డ్రైవర్లు అందరూ శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని రోడ్డుపై వాహనాలు నడుపుతున్నప్పుడు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని వరంగల్ వన్ డిపోను జీరో ఆక్సిడెంట్ డిపోగా చేయాలని తెలిపారు. డిప్యూటీ ఆర్ ఎం ఆపరేషన్ శ్రీ కేశరాజు భాను కిరణ్ గారు మాట్లాడుతూ దేశంలో రోడ్డు యాక్సిడెంట్ల వల్ల ప్రతి మూడు నిమిషాలకు ఒకరు మరణిస్తున్నారని ప్రమాదాల వల్ల ఆర్టీసీ వరంగల్ రీజియన్ ఏప్రిల్ 2024 నుండి నవంబర్ వరకు సుమారు 48 కోట్ల నష్టపరిహారం చెల్లించాల్సి వచ్చిందని డ్రైవర్ సురక్షిత డ్రైవింగ్ చేయాలని సూచించారు. డిపో మేనేజర్ వంగల మోహన్ రావు గారు మాట్లాడుతూ ఇన్నర్ రోడ్ల నుండి మెయిన్ రోడ్డుకు వచ్చు జంక్షన్ ల వద్ద డ్రైవర్లు ఇరువైపులా చూసి ఎదుటి వాహనాలను గమనిస్తూ అప్రమత్తంగా డ్రైవింగ్



చేయాలని అన్నారు. వాహనానికి, వాహనానికి మధ్య సరైన దూరం పాటించాలని పూర్తి ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలని తెలిపినారు. బ్రహ్మకుమారి సమాజం నుండి ఈ కార్యక్రమానికి విచ్చేసిన సునీత గారు మాట్లాడుతూ మనసు ప్రశాంతంగా ఉంచుకొని డ్రైవర్లు డ్రైవింగ్ చేయాలని ఆర్టీసీ బస్సుల పై ప్రయాణికులు చాలా నమ్మకంతో బస్సులలో ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్, ఎం.ఎఫ్ శ్రీనివాసులు, టి ఐ త్రీ పబ్బాల వెంకటేశ్వర్లు, డిఐ ఎస్ ఆర్ కుమార్, సేఫ్టీ వార్డెన్ యాదగిరి, డిపో సూపర్వైజర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీమా కోరేగావ్ యుద్ధ స్ఫూర్తితో బహుజన రాజ్యాన్ని స్థాపిద్ధాం

*జనవరి 2, ప్రభాతవార్త బాలసముద్రం :*



వీరోచిత పోరాటం చేసిన భీమా కోరేగావ్ యుద్ధ చరిత్ర గురుంచి అవగాహన చేసుకొని కోరేగావ్ స్ఫూర్తితో, అంబేద్కర్ అందించిన ఓటు ఆయుధంతో బహుజన రాజ్యాన్ని స్థాపించాలని విముక్త చిరుతల కక్షి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ లు పిలుపునిచ్చారు. 207 వ శౌర్య దినోత్సవ వేడుకల సందర్భంగా హన్మకొండ జిల్లా కేంద్రం కొత్తూరు కమ్యూనిటీ హాల్ లో తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతి కుమార్ అధ్యక్షతన జరిగిన భీమా కోరేగావ్ యుద్ధం చారిత్రక దృక్పథం పై నిర్వహించిన సదస్సు లో వారు పాల్గొని ప్రసంగించారు. చరిత్ర తెలుసుకున్న వారే చరిత్రను సృష్టించగలరని అంబేద్కర్ చెప్పినట్లు దేశ నిజమైన చరిత్రను, బహుజన వీరుల వీరోచిత చరిత్రను తెలుసుకున్న నాడే భారతదేశంలో బహుజన రాజ్యం స్థాపించగలమని అన్నారు. బ్రిటిష్ వారు సాధించిన అన్ని విజయాల్లో శూద్ర, అతిశూద్ర వీరుల పాత్ర కీలకమని అన్నారు. శివాజీ మహారాజ్, బీమా కోరేగావ్ వీరుల చరిత్రను ప్రజలకు తెలిపిన జ్యోతిరావు పూలే కు, ఆ యుద్ధ చరిత్ర స్ఫూర్తిని కొనసాగించిన బాబాసాహెబ్ అంబేద్కర్ లను దేశ ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆనాడు భౌతిక యుద్ధం చేయాక తప్పలేదని, నేడు అంబేద్కర్ ఇచ్చిన ఓటు ఆయుధంతో బహుజన రాజ్యాన్ని స్థాపించాలని అన్నారు. ఈ కార్యమంలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజ, కె యు అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్ బాబు, బుద్ధిష్ట్ సొసైటీ కేంద్ర కమిటీ సభ్యులు మిద్దేపాక ఎల్లయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ సాగంటి మంజుల, ఎం 21 నాయకులు సంజీవ్, ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కేడల ప్రసాద్, బి.సి ఉద్యోగ సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ బుసుగొండ ఓంకార్, వివిధ సంఘాల నాయకులు నలిగింటి చంద్రమోళి, మల్లికార్జున్, నరహరి, సంగాల స్వరూప, ఫరీద, తాటికొండ సద్గుణ, మామిడి రాకేష్, కొండి కృష్ణ గౌడ్, జూకంటి రవీందర్, నలబోల సంజయ్, అనిశెట్టి సాయితేజ అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ జిల్లాకలెక్టర్ ప్రావీణ్య కు శుభాకాంక్షలు

*, జనవరి 2, ప్రభాత వార్త:*

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు పరకాల రెవెన్యూ డివిజన్ పరిధి శాయంపేట తహసిల్దార్ కల్వల సత్యనారాయణ తో పాటు శాయంపేట, పరకాల,ఆత్మకూర్, నడికుడ, దామెర మండలాల తహసిల్దార్లు మర్యాదపూర్వకంగా కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినట్లు వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ మేరకు పరకాల రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న మండలాల్లో నెలకొన్న రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ కె.నారాయణ, పరకాల తహసిల్దార్ భాస్కర్, ఆత్మకూరు తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, నడికూడ నాగరాజు, దామెర తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి, ఆర్డిఓడిఏఓ విజయలక్ష్మి పాల్గొన్నారు



## బి ఆర్ ఎస్ పార్టీ మాటామంతి కార్యక్రమం

*వేలేరు జనవరి 2 ప్రభాతవార్త.*

వేలేరు మండలం మల్లికూరుల గ్రామం మాజీ జడ్పిటిసి చాడ సరిత గారి నివాసంలో మండల ఇన్చార్జి ఇత్తబోయిన భూపతి రాజు గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాటామంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులకు కార్యకర్తలకు టిఆర్ఎస్ పార్టీ తరఫున సందేశాన్ని ఇచ్చిన డాక్టర్ రాజయ్య. ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు అందరు కలిసి కలిసికట్టుగా ప్రతిపక్షం నిలదీస్తూ ప్రజలను తరపున పోరాటానికి సిద్ధంగా ఉండాలని ప్రధాన ప్రతిపక్షం పాత్ర పోషించాలి. టిఆర్ఎస్ పార్టీ తరఫున కేసీఆర్ ఎటువంటి పిలుపునిచ్చిన వారి నాయకత్వంలో పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలి పార్టీలో చురుకైన నాయకులను గ్రామస్థాయిలో గుర్తించి స్థానిక ఎన్నికలకు సిద్ధం చేయాలని సూచించారు. మరో రెండు మూడు నెలల్లో డిఆర్ఎస్ పార్టీ గ్రామ మండల నియోజకవర్గాల వ్యాప్తంగా నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది అప్పటివరకు ప్రతి ఒక్కరు సమన్వయం పాటించాలి. అప్పటివరకు ఏ కార్యక్రమం అయినా మండల ఇన్చార్యుల ఆధ్వర్యంలో జరుగుతాయి కావున ప్రతి ఒక్కరూ సహకరించాలి పార్టీలైన్ దాటకుండా అందరూ ఏక నాయకత్వంలో పని చేస్తూ రాబోయే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేస్తూ దీటుగా అధికార పార్టీని ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉండాలని పిలుపునివ్వడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ నిబద్ధతకు కట్టుబడి ఉండాలి పార్టీ లేని దాటితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చాడ సరిత మండల ఇంచార్జ్ ఇటబోయిన భూపతి మండల కోఆర్డినేటర్ గోవింద సురేష్ మాజీ వైస్ ఎంపీపీ అంగోత్ సంపత్ వేలేరు మాజీ సర్పంచ్ కాగిత మాధవరెడ్డి మెరుగు ప్రభాకర్ రెడ్డి మహమ్మద్ జానీ నార్ల గిరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## పొన్నం ప్రభాకర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

*హసన్ పర్తి, జనవరి 2, ప్రభాతవార్త.*

మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ను గురువారం హసన్ పర్తి 66 డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వం గా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వింజమూరు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జన్ను రవీందర్ మూల తిరుపతి గౌడ్ తదితరులు ఉన్నారు






## బిసిటియు వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా పెరుమాండ్ల సాంబమూర్తి

*ప్రభాతవార్త సుబేదారి :*

కాజీపేట ఫాతిమా నగర్ కు చెందిన పెరుమాండ్ల సాంబమూర్తి బిసిటియు వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైనారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అయిన జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈ నియామక ఉత్తర్వులను సాంబమూర్తికి అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ సంఘం అనుబంధ సంఘమైన బీసీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా వరంగల్ నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రైల్వే గేట్ లో సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పెరుమాండ్ల సాంబమూర్తి సేవలందించారని తెలిపారు. బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. అంతకుముందు సాంబమూర్తి మాట్లాడుతూ వరంగల్ జిల్లా బిసిటియు అధ్యక్షుడుగా నియమించిన జాతీయ అధ్యక్షులైన జాజుల శ్రీనివాస్ గౌడ్ కు, బి సి టి యు నేతలైన తాళ్లపల్లి సురేష్, సుంకరి శ్రీనివాస్ రావు, ఇతర నేతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. అనంతరం సాంబమూర్తిని పలువురు అభినందించారు



## పేదల పక్షాన బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ పోరాడుతుంది

*జనవరి 2, ప్రభాతవార్త బాలసముద్రం*

: బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో గురువారం రోజున బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ నూతన సంవత్సర పోస్టర్ ను, క్యాలెండర్ను బి ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ భాస్కర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఏడాది కాలంలో పార్టీని, పార్టీ శ్రేణుల్ని అక్రమ కేసుల నుంచి కాపాడడంలో లీగల్ సెల్ ఎంతో కృషి చేసింది, పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ లీగల్ సెల్ ఎప్పుడు అందుబాటులో ఉంటుంది అని అన్నారు. పేద ప్రజల పక్షాన ప్రభుత్వం పై పోరాడడంలో లీగల్ సెల్ ముందుంటుంది, సమర్థవంతమైన అడ్వకేట్లు లీగల్ సెల్ ను ముందుండి నడపడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ సభ్యులను ఆయన అభినందించారు , వారు చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షులు వినోద్ కుమార్, కమిటీ సభ్యులు శివరాజ్, జనార్దన్ గౌడ్, శ్రీరామ్ కిరణ్, రవి, వేణు పటేల్, శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులు పులి రజనీకాంత్, వెంకన్న, నయీముద్దీన్, వెంకటేశ్వర్లు, ఉడుతల సారంగపాణి, కుసుమ లక్ష్మీనారాయణ జానకి రాములు, రమేష్, సుంచు కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోస్

*ప్రభాత వార్తా సుబేదారి:*

హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రావిణ్య ఐఎఎస్ గారిని హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది. నూతన సంవత్సర సందర్భంగా కలెక్టర్ తో కేక్ కట్ చేయించి స్కూల్ పిల్లలకు ఉపయోగపడే విధంగా నోట్ బుక్స్ అందజేయడం జరిగింది.అనంతరం కలెక్టర్ తో టిఎన్జీవో హన్మకొండ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ చేయించడం జరిగింది.కలెక్టర్ మాట్లాడుతూ హన్మకొండ జిల్లా ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లాలోని ఉద్యోగులందరూ హనుమకొండ జిల్లా అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేయాలని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని నూతన సంవత్సరం లో ఉద్యోగులు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అందరికి మంచి జరగాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యద ర్శి బై రి సోమయ్య,అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్,రాష్ట్ర నేతలు రాము నాయక్, లక్ష్మి ప్రసాద్,జిల్లా నేతలు సురేష్,రాజమోళి,గౌతమ్,రాజేశ్వర్ రెడ్డి,భరత్, రాజ్యలక్ష్ మి,పావని ,యమున,శ్రీలత,సరస్వతి,అనూప్,ప్రణయ్,పృథ్వి,శ్రీనివాస్,మెహబూబ్,సుధాకర్, నాగారాణి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.



# వనం వీడి జనంలోకి రండి

జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్.

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాతవార్త** ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపీఎస్ ములుగు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్ నందు గురువారం ములుగు జిల్లా నుండి సిపిఐ మావోయిస్టు పార్టీలో గత కొన్ని దశబ్దాలుగా అజ్ఞాతంలో పనిచేయు చున్నటు వంటి రాష్ట్ర కమిటీ హోదాకి చెందిన తక్కళపల్లి వాసు దేవరావు ఆశన్న ,లక్ష్మిదేవీపేట గ్రామం, వెంకటాపూర్ మండలం, బడే చొక్క రావు దామోదర్ కాల్వపల్లి గ్రామం, తాడ్వాయి మండలం, కొయ్యడ సాంబయ్య,అజాద్, మొద్దులగూడెం గ్రామం, గోవిందరావుపేట మండలం, జిల్లా కమిటీ హోదాకి చెందిన పులసం పద్మ గంగక్క తుపాకులగూడెం గ్రామం, కన్నాయిగూడెం మండలం, ఈసం అర్జున్ రఘుపతి, గోగుపల్లి గ్రామం, ఏటూరునాగారం మండలం, పార్టీ సభ్యుడు అయినా సధనపల్లి చందు, ఏటూరు గ్రామం, ఏటూరునాగారం మండలం యొక్క కుటుంబ సభ్యులతో కలిసి వారితో పనిచేయుచున్న మావోయిస్టు పార్టీ నాయకులను, సభ్యులను ములుగు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయాలా కుటుంబ



సభ్యులు కృషి చేయాలనీ వారికీ విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ విధంగా లొంగిపోయినటువంటి మావోయిస్టులకి ప్రభుత్వం నుండి వారి పై ఉన్నటువంటి రివార్డ్ నగదు ఇవ్వడం జరుగుతుందనీ, వారికీ పునరావాస పథకం క్రింద అన్నివిధాలుగా అండగా ఉంటామని జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్ వారి కుటుంబ సభ్యులకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారికి ఐ డ్రీం ఛానల్ వారు ఎస్పి ఆధ్వర్యంలో పండ్లు, దుస్తులను పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్, ఐ డ్రీం ఛానల్ మురళీధర్ పాల్గొన్నారు

# జిల్లా యంత్రాంగానికి ప్రజలు, పాత్రికేయులు సహకరించాలి

నూతన సంవత్సరంలో జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం
.జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.



**ములుగు, జనవరి 2, ప్రభాతవార్త :** రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాలతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, తాము చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలు పాత్రికేయులు సహ కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేశారని, జిల్లాలోని పర్యటక రంగాన్ని ప్రపంచవ్యాప్తంగా ఆకట్టుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. క్రింది స్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారి వరకు మంచి పనులతో పాటు అనుకోకుండా కొన్ని తప్పుడు పనులు చేసే అవకాశం ఉంటుందని ఇలాంటి విషయాలను పాత్రికేయులు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు కుటుంబాల పోషణతో పాటు ప్రజా సేవ చేయాలని తపనతో ప్రభుత్వ ఉద్యోగ విధులు నిర్వహిస్తారని, తాను సైతం కలెక్టర్ కాక ముందు ప్రైవేట్ కంపెనీలో నెలకు ఆరు లక్షల 50 వేల రూపాయల వేతనంతో పని చేశానని ప్రజలకు సేవ చేయాలనే తపనతో కలెక్టర్ ఉద్యోగంలో చేరానని వివరించారు. జిల్లాలో మూతపడిన బిల్ట్ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించడానికి ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకోగా, దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని అన్నారు. జిల్లాలో 4 వందల ఎకరాల స్థలంలో పలు పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడంతో పాటు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో విద్యను బలోపేతం చేయడానికి సిఎస్ఆర్ నిధులతో గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో బోధన అందించడం జరుగుతున్నదని, జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుందని వివరించారు. జిల్లాలో ప్రజలు ఎలాంటి సమస్యలకు గురైన పాత్రికేయులు తన దృష్టికి తీసుకురావాలని తాను నిత్యం అందుబాటులో ఉంటానని దివాకర టి.ఎస్. తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎండి. రఫిక్, జూనియర్ అసిస్టెంట్ కే.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు

**ములుగు, జనవరి 2, ప్రభాతవార్త :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లోని సమావేశ మందిరంలో, జిల్లాలోనీ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆర్ .బి. ఎస్ .కే ప్రోగ్రాం వైద్యులు మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మెడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించి వారిని ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .గోపాలరావు మాట్లాడుతూ ,అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు డెలివరీ నిర్వహించాలని సిబ్బందిని కోరారు. ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించి, వైద్య ఆరోగ్యశాఖలో ములుగు జిల్లాను ముందు వరుసలో నిలబెట్టాలని ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులను ఆర్బిఎస్కె వైద్యులను మరియు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ వైద్యులను కోరారు. లక్ష్యసాధన లో నిర్లక్ష్య వైఖరి వహించే వారిపై శాఖా పరమైన చర్యలు ఉంటాయని తెలియజేశారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్ల పనితీరును వ్యక్తిగతంగా అడిగి తెలుసుకుని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరియు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ సెంటర్ల పరిధిలో పటిష్టమైన సూక్ష్మ ప్రణాళికలను తయారు చేసుకోవాలని, క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి, వైద్య సేవలను మరియు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని వివరించారు. తర్వాత వ్యాధి నిరోధక టీకాలను సరియైన కాలంలో పిల్లలకు టీకాలు ఇప్పించి ఆరోగ్యవంతమైన పిల్లలను తయారుచేయాలని, అసంక్రమిక వ్యాధుల అయిన బీపీ షుగర్ స్క్రీనింగ్ పరీక్షలను ఈ ఫిబ్రవరి మాస చివరి వరకు చేయాలని తెలిపారు. టీబి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా టీబి కేసుల నమోదు సంఖ్యను పెంచి, మందుల సరఫరా పై కూడా దృష్టి పెట్టాలని వివరించారు. ఇట్టి



సమావేశంలో జిల్లాలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యసాధనకు 100 సాధించుటకు కృషి చేయాలని ప్రోగ్రాం ఆఫీసర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆర్బిఎస్కె ప్రోగ్రాం వైద్యులు మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులతో ప్రతిజ్ఞను చేయించారు. అటు తర్వాత నూతన సంవత్సర సందర్భంగా కేకును కట్ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టరు .పవన్ కుమార్ డాక్టర్. శ్రీకాంత్ డాక్టర్ .రణధీర్ డాక్టర్. చంద్రకాంత్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆర్బిఎస్కె వైద్యులు ,డెమో ఇన్చార్జ్ సంపత్ ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ దుర్గారావు ,పూర్ణ సంపత్ రావు డి పి హెచ్ ఎన్ శకుంతల, డిపి ఏమో సాంబయ్య ,ఎస్ఓ ఇంచార్జ్ స్వరూప రాణి, ఎం సి హెచ్ మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు, అరుణకుమారి ,ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులు మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్

**ములుగు, జనవరి 2, ప్రభాతవార్త :** గురువారం జిల్లా కేంద్రం లోని మంత్రి క్యాంపు కార్యాలయం లో రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క గారికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కలసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.



# ములుగు వార్త

## మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ టీ. యస్.దివాకర్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్



**ములుగు, జనవరి 2, ప్రభాతవార్త :** నూతన సంవత్సర సందర్భంగా టీజీవో సంఘ నాయకులు ములుగు జిల్లా అధ్యక్షులు ఏం సంపత్ రావు ప్రధాన కార్యదర్శి కే జీవన్ కుమార్ గార్ల ఆధ్వర్యంలో గౌరవ మంత్రి ధనసరి సీతక్క గారిని నూతన సంవత్సర సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందచేసి వారికి శుభాకాంక్షలు తెలియ జేశారు. అలాగే ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ములుగు తరపున హాస్టల్ విద్యార్థుల ఉపయోగార్ధం కలెక్టర్ గారి ద్వారా దుప్పట్లు అందజేయడం జరిగింది , అలాగే అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి గారిని కూడా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోశాధికారి ప్రకాశ్ రెడ్డి ఉపాధ్యక్షులు కొమురయ్య, కే శిరీష, విజయభాస్కర్, జితేందర్ రెడ్డి, శైలజ, ఏం.రాజు వెంకటరమణ, దేవరాజ్, లక్ష్మణ్ నాయక్, రఫిక్, రహీం, జవహర్ రెడ్డి, సారంగపాణి రహీం అహ్మద్, రాజేశ్వరరావు మొదలగు వారు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.పి ఆర్ టి యు టీఎస్ ములుగు జిల్లా 2025 డైరీలు, క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క ములుగు, జనవరి 2, ప్రభాతవార్త : పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ "ధనసరి అనసూయ (సీతక్క) గారి చేత ఆవిష్కరించడం జరిగింది ఈ ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, బీద విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించాలని అందుకు ఉపాధ్యాయుల బాధ్యత ఎంతో ఉందని అన్నారు .ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలో చాలా వెనుకబడ్డ విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేది ఉపాధ్యాయులేనిన గుర్తు చేశారు. ఈ సందర్భంగా మంత్రిగారు ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పి ఆర్టి యు టి ఎస్ ములుగు జిల్లా శాఖ గౌర మంత్రి గారికి వారి చిత్రపటాన్ని బహుమతిగా అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు వేం యాకుబ్ రెడ్డి గారు, ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం గారు ములుగు మండల అధ్యక్షులు సానికొమ్ము ముకుంద రెడ్డి గారు ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి శివప్రసాద్ గారు గోవిందరావుపేట మండల ప్రధాన కార్యదర్శి పాడియా తులసీరామ్ గారు జిల్లా బాధ్యులు అన్నపూర్ణ, గారు మరియు ఆదిమూల వెంకటేష్,, నాగేశ్వరరావు గారు మండల, జిల్లా, రాష్ట్ర బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూలు పిల్లల కోసం కలెక్టర్కు నోట్ పుస్తకాలు అందజేత

**ములుగు, జనవరి 2, ప్రభాతవార్త :** నూతన సంవత్సర సందర్భంగా తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ పక్షాన పంచాయతీరాజ్ శాఖ మంత్రి కి, జిల్లా పరిషత్ స్పెషల్ ఆఫీసర్ అయినా జిల్లా కలెక్టర్ గారిని మరియు జిల్లా ప్రజా పరిషత్ గారలను కలిసి శుభాకాంక్షలు తెలపనైనది మరియు స్కూల్ పిల్లల కొరకు నోట్ బుక్స్ మరియు పెన్నులు కలెక్టర్ గారికి అంధించడమైనది. ఇట్టి కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు .అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి .వినీత్ కుమార్, అసూసియేట్ అధ్యక్షులు సుధాకర్, జెసిసి మెంబర్ సాయిదుర్గ లక్ష్మి, కోశాధికారి బాలాజీ, స్టేట్ కౌన్సిలర్ల వినాయక్, మక్బూల్ పాషా, ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, ఇక్బాల్, జాయింట్ సెక్రటరీ వ్యాస్ చందర్, ఆర్గనైజ్ సెక్రటరీ సౌమ్య రెడ్డి, ఈసీ మెంబర్ నరేష్ మరియు జెడ్పి సిబ్బంది వివిధ మండల పరిషత్ మరియు జెడ్ పి పి పాఠశాలలలో పనిచేస్తున్న మినిస్టీరియల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాన మంత్రి మరణం తీరని లోటు

మన్మోహన్ సింగ్ ప్రతి పేదవానికి 5 కేజీల బియ్యాన్ని అందజేసిన ఘనత ఆయనదే

అరువై ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధానమంత్రి..

సంతాపంని తెలియజేసిన మంత్రి సీతక్క

పేదల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలి

పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటాం



**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావు పేట మండల కేంద్రంలో గురువారం నాడు సోమలగడ్డ పరిధిలో ఉన్న పి.ఎస్.ఆర్. గార్డెన్స్ యందు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని సంతాప సభ మరియు ములుగు జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణా భివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు గౌరవ దనసరి అనసూయ సీతక్క విచ్చేసి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని, వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ, మన్మోహన్ సింగ్ ప్రస్తుత పాకిస్తాన్‌లోని పంజాబ్ రాష్ట్రంలో 1932 వ సంవత్సరంలో జన్మించారని ఆమె అన్నారు. పంజాబ్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం పూర్తయ్యాక కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్స్ పూర్తి చేశారని, మన్మోహన్ సింగ్ 2004 నుంచి 2014 వరకు రెండు పర్యాయాలు భారత ప్రధానిగా పనిచేశారు. 2004 లోక్ సభ ఎన్నికల్లో అటల్ బిహారీ వాజ్ పేయి నేతృత్వంలోని ఎన్డీయేపై కాంగ్రెస్ విజయం సాధించిన తర్వాత, ఆయన తొలిసారిగా 2004లో భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారని ఆమె అన్నారు. 2009 నుంచి 2014 వరకు రెండోసారి పదవిలో కొనసాగారని, పీవీ నరసింహా రావు ప్రధానమంత్రిగా ఉన్న సమయం లో 19911996 మధ్య మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా చేశారని అన్నారు. భారత్‌కు 13వ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించే ముందు ఆయన అనేక బాధ్యతాయుతమైన పదవులు నిర్వహించారు. 1982 నుంచి 1985వరకు రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్‌గా పనిచేశారు. 1985 నుంచి 1987 వరకు ప్లానింగ్ కమిషన్ వైస్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. 1991లోయూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్‌గానియమితులయ్యారు ఆర్థికమంత్రిగా పీవీ నరసింహరావు నామినేట్ చేసే సమయానికి మన్మోహన్ సింగ్ యూజీసీ ఛైర్మన్‌గా ఉన్నారు. 1991 జూన్‌లో కేంద్రమంత్రి బాధ్యతలు స్వీకరించిన మన్మోహన్ సింగ్ అదే ఏడాది అక్టోబరులో రాజ్యసభ ఎంపీ అయ్యారు. అస్సాం నుంచి వరుసగా ఐదుసార్లు రాజ్యసభ ఎంపీగా పనిచేశారు. 2019లో ఆయన రాజస్థాన్ నుంచి రాజ్యసభకు వెళ్లారు. ఇంగ్లీషు, ఉర్దూలో అనర్గళంగా మాట్లాడగల మన్మోహన్ సింగ్ మేధావిగా గుర్తింపు పొందారు. మన్మోహన్ సింగ్ భారత దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. వారి మరణం మమ్మల్ని దిగ్భ్రాంతికి గురి చేసింది అని, వారి మృతి పట్ల సంతాపాన్ని తెలియజేశారు. అలాగే దేశంలో ఆధార్ కార్డు వ్యవస్థను, రేషన్ కార్డు వ్యవస్థను, ఆహార భద్రత చట్టం తీసుకొచ్చిన ప్రధాన వ్యక్తి మన్మోహన్ సింగ్ గారని, సోనియమ్మ ఆదేశాల ప్రకారం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ గారని అన్నారు. అలాగే ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పని చేయాలి అని, ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపు ప్రభుత్వం పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని, మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఉచిత డ్వాక్రా రుణాలు ఇచ్చి మహిళలను అభివృద్ధి పథంలో నడుపుతున్నదని, అలాగే రైతులకు పెద్ద పీట వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు 2018 నుండి డిసెంబర్ 9 2023 వరకు పంట రుణాలు తీసుకున్న వారికి 2 లక్షల పంట రుణమాఫీ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది, అలాగే రైతు భరోసా కూడా నూతన సంవత్సరం సందర్భంగా రైతులకు అందిస్తాం అని, అలాగే రైతు కూలీలకు కూడా 12000 రూపాయల భరోసా అందిస్తాం అని కాబట్టి ప్రతి ఒక్క పథకం కూడా గడప గడపకు చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నేను ఉంటానని, ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులకు అందేలా నాయకులు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు సముచిత పదవులు దక్కుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, గోవిందరావుపేట మండల పిఏసిఎస్ ఛైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, లక్నవరం మత్స్యశాఖ ఛైర్మన్ పులిగుజ్జు వెంకన్న, పేండం శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు చింత క్రాంతి, బద్దం లింగారెడ్డి, మిర్యాల యాదగిరి రెడ్డి, జంపాల చంద్రశేఖర్, జిల్లా నాయకులు, మండల, గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.




## టీఎస్ యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ.

*ప్రభతవార్త: ఏటూరు నాగారం:*



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (గిలీగీగినీ ) నూతన సంవత్సరం డైరీ మరియు క్యాలెండర్ మండల విద్యాశాఖ అధికారి కే మల్లయ్య, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వాసం సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ సంఘం విద్యారంగ అభివృద్ధికి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె భూమిరెడ్డి ఏటూరునాగారం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పత్రి కిరణ్ పొడెం ప్రసాద్ ఉపాధ్యక్షులు మడి చిట్టిబాబు ఉపాధ్యాయులు భాస్కర్, శ్రావణ్, సుమన్, మున్వర్ రజిని, లావణ్య, రజిత, వంశి పాల్గొన్నారు

## పేదలను ఆదుకోవడమె లక్ష్యంగా పనులు

బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం

ఐటిడీఏ అటెండర్ లక్ష్మి మృతి బాధకరం

..రాష్ట మంత్రి సీతక్క

*తాడ్వాయి ప్రభాతవార్త (జనవరి 02)*



పేదలను ఆదుకోవడమె లక్షంగ పనులు చేయించడం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంంఅక్షేమ శాఖల మంత్రి సీతక్కఅన్నారు. గురువారం ఈరోజున ములుగు జిల్లా , తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన మోకాళ్ళ లక్ష్మి ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి చిత్ర పటానికి నివాళి అర్పించి ఆర్థిక సహాయం చేశారు. అదేవిధంగా మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జిల్లాలలోని ఏగ్రామంలో సమస్యలు ఏర్పడినా ఆగ్రామాన్ని సందర్సించి స్తానికమండల నాయకుల ద్వారసమస్యలను తెల్సుకుని పరిష్కరించు తున్నట్లు తెలిపారు. గతంతొపోల్చుకుంటె ఈసారిగ్రామాలలో సమస్యలను ప్రజలకుభారం కాకుండా దూరం చేస్తున్నా మన్నారు .కుటుంబసబ్యులు అనారోగ్యంతో మృతిచెందితె వారికుటుంబాలను సందర్సించి ఆర్థికసాయం చేసిఆకుటుంబానికి అండ గఉండి ఆదు కుంటామని తెలిపారు ఐటిడీఏ లోచాలాకాలంగా అటెండర్ గపనిచేస్తున్న తాడ్వాయికి చెందిన మోకాళ్ల, లక్ష్మిఅనారోగ్యంతో మృతిచెందడం భాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మన్ అరేం లచ్చుపటేల్ , ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి ముజఫర్ , సహకార సంఘం మాజీ ఛైర్మన్ పాక సాంబయ్య , తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోడి సతీష్ కుమార్ , సింగిల్ విండో డైరెక్టర్లు యానాల సిద్ది రెడ్డి , రంగరబోయిన జగదీశ్ , గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్ , ఎస్సి సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు , మండల నాయకులు పల్నాటి సత్యం , అనుమాండ్ల రాజిరెడ్డి , ఆలేటి జైపాల్ రెడ్డి , బండారి చంద్రయ్య , తదితర నాయకులు పాల్గొన్నారు.

## అటవీ సంపదలను పెట్టుబడిదారులకు దారాదత్తం చేయడం సరికాదు.

తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలి.

తునికాకు యూనిట్ల రద్దు దుర్మార్గం

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి కుమార్.




**గోవిందరావు పేట ప్రభాతవార్త** గోదావరి పరివాహక ప్రాంతంలో అటవీ సంపదలను పెట్టుబడిదారులకు దారదత్తం చేయడం సరికాదని తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. ఛత్తీస్గఢ్ రాష్ట్రములో 300 యూనిట్ల తునికాకు టెండర్లు కేంద్రం బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిందని, ఆ ప్రమాదం తెలంగాణ కు ములుగు జిల్లా కు ఉందని అందుకే తెలంగాణ లో వెంటనే తునికాకు టెండర్లు పిలవాలని బండారు రవి కుమార్ అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం కొప్పుల రఘుపతి అధ్యక్ష తన పసర సిపిఎం కార్యాలయం లో జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ, తునికాకు అనేది గిరిజను లకు, పేద ప్రజలకు ఒక పంట లాంటి దని, సంవత్సర ఆదాయ వనరు అని అన్నారు. కానీ కేంద్రం బడా పెట్టుబడిదారుల కోసం అడవిలో యురేనియం తవ్వకాల కోసం, అటవీ సంపదలను పెట్టుబదారులకు దారాదత్తం చేయడంలో భాగంగానే తునికాకు యూనిట్లను రద్దు చేస్తుందని అన్నారు. ఇప్పటికే కోట్ల రూపాయల తునీకాకు బోనస్ ప్రజలకు చెల్లించకుండా ప్రభుత్వం తత్సారం చేస్తుందని అన్నారు. బకాయి తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి, రత్నం రాజేందర్, పొదిల్ల చిట్టిబాబు, ఎండి దావూద్, గ్యనం వాసు, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కార్మికులకు భద్రత లేని బతుకులు

చాలా కాలంగ పెండింగులో ఉన్నపనులు

మండిపడిన మండలకమిటి .

**తాడ్వాయి ప్రభాతవార్త (జనవరి02)** మండలంలోని కాటాపురంలొ భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై సమావేశం జరిగింది. సి ఐ టి యు మండలప్రసిడెంట్ చిట్టినేని శ్రీనువాస్ మాట్లాడుత భవనాలను నిర్మిస్తున్న సమయంలొ భద్రలేని భతుకులు అయినాయని ఆవేదనవ్యక్తం చేశారు. ఈకార్మికుల కుటుంబాలకు ప్రభుత్వపరంగా కల్పించవలసిన బెనిఫిట్స్ పైప్రభుత్వం దృష్టిపెట్టి న్యాయం చేయలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్టప్రభుత్వాల ద్వారవచ్చే బెనిఫిట్స్ అమలు చేయలని కోరారు. కార్మికుల కుటుంబాలకు ఎలాంటి ప్రభుత్వపథకాలు ఇప్పిటిదాక ఏమి అందక పోవడం శోచనీయమన్నారు. జిల్లాలోని మండలాల వారిగ భవన నిర్మాణకార్మికులు సమస్యల సాదనకోసం ఉద్యమించాలని పిలునిచ్చారు. భవననిర్మాణ కార్మికుల సమస్యలపై దృష్టిపెట్టాలని కోరారు. ఈకార్యక్రమంలొ కార్మికసంఘం కాటాపురం ఏరియా కార్యదర్సి కాట ,నర్సింగరాజు ,కడెం సత్యం ,మండల ఉపాద్యక్షులు కన్నమల్ల శీను, మబ్బునరేష్, ఎట్టినరేష్, నామనిశంఖర్, పర్వతాల, కృష్ణ, , సురభాక నరేష్ , , బద్దుల యాకయ్య, , నామని, , సారయ్య, , తదితరులు



# వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా ప్రభాత వార్త,**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు ధనసరి సీతక్క చేతులమీదుగా ములుగు జిల్లా క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో వార్త దినపత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. గురువారం ములుగు జిల్లా క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ పత్రిక స్థాపన నాటి పరిస్థితులను సింహావలోకనం చేశారు. ఆనాడు 1995లో ఓ నిష్పక్షపాత దినపత్రిక సమాజానికి అనివార్యమైనప్పుడు ఇది ఉద్భవించిందని కొన్నియాడారు. అప్పటిపుంచీ ఇప్పడిదాకా ఎన్నెన్నో సంచలనాలకు ఆలవాలమైందని మంత్రి అన్నారు.అనేక సమస్యలకు ప్రజలకి ప్రభుత్వానికి మధ్య వారధిలో పని చేస్తున్నారన్నారు వార్తలో విశ్వసనీయత ఉన్నదనే కోణంలో జర్నలిస్టులు అడుగులు వేయాలని సూచించారు. వార్త దినపత్రిక మరిన్ని విజయాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ వార్త దినపత్రిక యాజమాన్యానికి, వార్త దినపత్రిక ములుగు జిల్లా కుటుంబ సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలందించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ములుగు జిల్లా వార్త కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# అయ్యప్ప దేవాలయంలో మహాప్రసాదం

**నర్సంపేట, జనవరి 2, ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో మహాప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా తెలిపారు. గురువారం ఆలయ ముఖద్వారం ముందు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 24వ మండల పూజా మహోత్సవాలు నవంబర్ 14 నుండి డిసెంబర్ 26 వరకు మాలాదారస్వాములకు, భక్తులకు మహాన్నదాన ప్రసాద వితరణ, 14 పడిపూజలు, పల్లివేట, పంబా ఆరట్టు నిర్వహించామన్నారు. శబరిమలను మురిపిస్తూ దీపావళి, గురుపౌర్ణమి, సత్యనారాయణస్వామివ్రతం, డిసెంబర్ 21వ రోజు సూర్యయాగం నిర్వహించామన్నారు. జనవరి 1న నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని భక్తులు ఆవుపాలతో స్వామివారికి అభిషేక పడిపూజ మహోత్సవాలు ఘనంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమాల విజయవంతానికి సహకరించిన స్థానిక శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, బిజెపి నాయకుడు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, పురపాలక సంఘం చైర్మన్, పాలకవర్గం, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్, రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తులు, పోలీసులు, ప్రింట్‌అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలతో పాటు ప్రధాన అర్చకులు ఎంతో సహకారాన్ని అందించారని అదేవిధంగా ఆలయ కమిటి నిర్వాహకులు ఎంతో శ్రమపడ్డారని వీరందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని ప్రకటించారు.



# డీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

**నల్లబెల్లి, జనవరి 2, ప్రభాతవార్త**

డెమక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) నల్లబెల్లి మండల కమిటి ఎన్నిక గురువారం జరిగింది. ఆ సంఘం జిల్లా ఎన్నికల అధికారి కొమ్మాలు రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు జరుగగా మండల అధ్యక్షునిగా తూముల రఘువీర్, ఉపాధ్యక్షులుగా బి.రవి, జీ.మంజుల, ప్రధాన కార్యదర్శిగా కందుల గోవర్దన్, సహాయ కార్యదర్శులు కే.నటరాజ్, బి.నర్సింహా, పీ.కైలాసంలను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ నెల రోజులుగా సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20వేల మంది వారి ఉద్యోగాన్ని రెగ్యూలర్ చేయాలని టైమ్‌స్కేల్ వర్తింప చేయాలని శాంతియుతంగా ఉద్యమం చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ దోరణితో వారిని పట్టించుకోక పోవడం బాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన అపరిష్కృత సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు పరిష్కరి ంచకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామిని పరిష్కరించడంతో పాటు కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాయలంలో విద్యనభ్యాసిస్తున్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో డీటీఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, తాత్కళిక ఉద్యోగులకు అండగా ఉద్యమం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ టీ.మహేందర్‌రెడ్డి, టి.అరు ణాదేవి, ఆడిట్ కమిటి కే.చందర్, ఏ.ప్రశాంత్, ఎన్.మనోహరస్వామి, పొన్నం యాకుబ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ప్రధానోపాధ్యాయుడిపై దాడి హేయమైన చర్య

**నల్లబెల్లి, జనవరి 2, ప్రభాతవార్త**

హైదరాబాద్ పట్టణంలోని తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై దాడి హేయమైన చర్య అని డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి కూనమల్ల కొమ్మాలు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని విద్యావనరుల కార్యాలయం ముందు డెమక్రటిక్ టీచర్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) క్యాలెండర్, డైరి ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మండల విద్యాధికారి వసంత చేతుల మీదుగా డైరి, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కొమ్మాలు మాట్లాడుతూ విద్యను భోదించే ఉపాధ్యాయునిపై ఇలాంటి దాడిచేయడం బాదాకరమని దాడికి పాల్పడ్డ ఎంతటి వారిపై అయినా ప్రభుత్వం చట్టరిత్యా కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. దళిత ప్రధానోపాధ్యాయుడిపై దాడి జరిగి పది రోజులు గడుస్తున్నప్పటికి ఇప్పటి వరకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంపై అనేక అనుమానాలకు తావిస్తుందని ఆయన దుయ్యబట్టారు. గౌరవ నీయులైన మేదావి వర్గమైన పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై జరిగిన అవమాన కరమైన సంఘటనకు కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకోక పోతే ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమ రూపాన్ని చూడాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ మహేందర్‌రెడ్డి, తూముల రఘువీర్, రవీందర్, గోవర్ధన్, యాకుబ్‌రెడ్డి, నటరాజ్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.




# బల్దియా అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్టీయూసి అధ్యక్షులు

**ప్రభాత వార్త వరంగల్ కలెక్టరేట్**

గ్రేటర్ వరంగల్ ఐఎన్టీయూసి అధ్యక్షుడు పాశం రవి యాదవ్ అధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా జిడబ్ల్యూఎంసి అడిషనల్ కమిషనర్ ఇసంపల్లి జోన్నా తోపాటు సీఎంహెచ్ఓ రాజారెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సత్యం, సహా కార్యదర్శి సంజీవ, లక్ష్మణ్ , ఉపెందర్, తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట పీఎస్‌లో హౌజ్ ఆఫీసర్ విధులు నిర్వర్తించిన ట్రేని ఐపీఎస్

**నర్సంపేట, జనవరి 2, ప్రభాతవార్త**

ట్రేనీ ఐపీఎస్ అధికారి మనన్‌భట్ గురువారం పట్టణంలోని పోలిస్టేషన్‌లో హౌజ్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తించారు. ట్రేనింగ్‌లో భాగంగా పట్టణానికి వచ్చిన ఆయన స్థానిక ఏసీపీ కిరణ్‌కుమార్ సీఐ రమణమూర్తి, ఎస్ఐలు రవికుమార్, అరుణ్‌లు ఆయనకు స్వాగతం పలికి బోకెలు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్టేషన్‌లో నిర్వహించాల్సి న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు.



# నిరుపేదల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

**బచ్చన్నపేట, జనవరి 2 ప్రభాతవార్త:**

అన్నివర్గాల నిరుపేదల అభివృద్ధి లక్ష్యంగా చేసుకుని తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన సాగిస్తోందని, అలాగే జనగామ చేర్యాల అభివృద్ధికోసం మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాప్‌రెడ్డి కృషి చేస్తున్నారని చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళాసంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి కట్టుబడి పని చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఆడబిడ్డలు తల్లిదండ్రులకు భారం కాకూడదనే సదుద్దేశంతో పెళ్లి కానుకగా లక్షరూపాయలను అందజేసి వారికి ఆర్థికంగా తోడ్పాటును అందిస్తున్నారని తెలిపారు. అలాగే మహిళలకు వడ్డీలేని రుణాలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు జీవనోపాదుల ద్వారా రుణాలు అందజేస్తుందని తెలిపారు. రైతు రుణమాఫీ చేసి రైతు ప్రభుత్వంగా కాంగ్రెస్‌పార్టీ అవతరించిందన్నారు. అలాగే జనగామ, చేర్యాల ప్రాంతంఅభివృద్ధి కోసం మాజీఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు కుమ్మురి ప్రతాపరెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నాంన్నారు.






# స్వయం సహాయక సంఘాలు ప్రోత్సహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వ సహకారం

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

జనవరి 2, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :

స్వయం సహాయక సంఘాలు ప్రోత్సహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తగు సహకారం అందించడం జరుగుతుందని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం హనుమకొండ కలెక్టర్ సమావేశ మందిరంలో వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో శాసనసభ్యులు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ప్రోత్సహించడం ద్వారా ముఖ్యంగా గ్రామీణ మహిళల ఆర్థిక అభివృద్ధి బలోపేతం చెందడం జరుగుతుందని ఆయన అన్నారు. పరకాల నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా నియోజకవర్గంలో పాలసేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయటం, మహిళా సంఘాల ద్వారా ఒక మెగావాట్ సోలార్ విద్యుత్ కేంద్రాలను గుర్తించడం, మరియు ప్రతి మండలంలో 350 మంది గుర్తించి వారికి కటెలరింగ్ తర్ఫీదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వీటికి ఉయ్ హబ్ (ఉమన్ ఇంటర్ పెన్యూర్) హబ్ సహకారం అందిస్తుందని తెలిపారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల ద్వారా చేసిన ఉత్పత్తులు వస్తువులకు దేశీయ మరియు విదేశీ మార్కెట్లో విక్రయించే విధంగా చర్యలు చేపడితే మంచి ఫలితాలను సాధించవచ్చని ఆయన అన్నారు. ఇదే దిశలో నేడు వారు చేస్తున్న ఉత్పత్తులకు మార్కెట్లో మంచి ప్రోత్సాహం లభిస్తుందని ఆయన తెలిపారు. వారు తయారు చేసిన ఉత్పత్తులను మరింత మెరుగు దిద్దే విధంగా మెరుగైన శిక్షణ ఇచ్చే విధంగా డిఆర్డిప మెప్మా మరియు పరిశ్రమల శాఖ తగు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. విదేశీ మార్కెట్లో ఉత్పత్తులు విక్రయించడం విక్రయించే విధంగా చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. **హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ**

మార్కెట్ డిమాండ్ మేరకు వస్తువులు తయారు చేసే విధంగా వారికి కనైపుణ్యాలతో కూడిన శిక్షణ ఇవ్వాలని తద్వారా వారు ఆర్థికంగా ఎదగడానికి దోహదపడగలరని అభిలాషించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు సరైన శిక్షణను అందించ్వాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రాథమిక సెక్టారులోని వ్యవసాయం, ఇండిస్టియల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలన్నారు. ఉయ్ హబ్ సీ.ఈ.ఓ సీత మాట్లాడుతూ మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఉయ్ హబ్ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. మహిళలు ఇప్పుడు చేస్తున్న వ్యాపారాల అభివృద్ధికి తోడ్పడటం, కొత్త రంగాలలో గుర్తించి వాటికి సంబంధించి తర్ఫీదు ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ గణేష్, హనుమకొండ ఆర్.డి.ఓ నారాయణ, హనుమకొండ డి.ఆర్.డి.ఓ శ్రీను, వరంగల్ డి.ఆర్.డి.ఓ కౌసల్యదేవి, తహశీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# రియల్ వ్యవసాయానికి రైతు భరోసా

### కేంద్రమంత్రి చేసింది ఏమీ లేదు

### ప్రజల్లో మంచి పేరుతో స్థానిక ఎలక్షన్లకు: మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి జనవరి 2 ప్రభాతవార్త:

రియల్ దందా కాదు రియల్ వ్యవసాయానికి రైతు భరోసా వస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం రోజున మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి మంత్రి పొన్నం హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల్లో అన్ని అమలు చేశామని మిగిలి రైతు భరోసా సంక్రాంతికి కానుకగా విడుదల చేస్తామని అన్నారు. స్థానిక కేంద్రమంత్రి ప్రజలకు చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. గ్రామాల్లోని కాంగ్రెస్ నాయకులు ప్రజల అన్ని రకాల సమస్యలు మంచితనంతో పరిష్కరించాలని కోరారు. అన్ని రకాల ప్రజల సమస్యల పరిష్కారానికి మీకు అండగా ఉంటారని హామీ ఇచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి రాష్ట్రంలో గుర్తింపు కోసం కృషి చేస్తున్నానని అన్నారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీల నాయకులకు ధైర్యంగా జవాబు చెప్పండి. గత ప్రభుత్వ లక్ష రుణమాఫీని ఐదు సంవత్సరాలు చేస్తే ఈ ప్రభుత్వం ఐదు నెలల్లో రెండు లక్షల రుణమాఫీ చేసిందని ప్రజలకు గుర్తు చేయండని లబ్ధిదారులు ధైర్యంగా చెప్పేటట్టుగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి కొలుగూరి రాజు ఊసకోయిల ప్రకాష్ ఆదరి రవీందర్ కోడూరి సరోజన చిదురాల స్వరూప బొక్కల స్రవంతి ఒల్లాల రమేష్ దస్తరి కిషోర్ కాలేరు శ్రావణ్ కవ్వం పల్లి స్వర్ణలత గజ్జల రమేష్ తాళ్లపల్లి కిరణ్ బొల్లంపల్లి రాజు మాచర్ల సదానందం తాళ్లపల్లి సదానందం డబ్బా శంకర్ కొడకండ్ల సుదర్శన్ రెడ్డి తదితర గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# డివిజన్ లో అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్

## ఫలించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, మంత్రి కొండా సురేఖ కృషి

ప్రభాత వార్త వరంగల్ కలెక్టరేట్

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పునః ప్రారంభించిన అభివృద్ధి పనులలో భాగంగా 27 డివిజన్లోని గోల్డెన్ త్రిషల్ వీధిలో సీసీ రోడ్ పనులను 27 డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఫలించిన మాజీ ఎమ్మెల్సీ కృషి మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ సీనియర్ నేత కొండా మురళీధర్ రావు , రాష్ట్ర అడవి పర్యావరణ శాఖ దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ ఇరువురి కృషి వల్ల డివిజన్ లోని కృష్ణ కాలనీలో ఉన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ హై స్కూల్ లకు త్వరలో నూతన భవనం రూపుదిద్దుకోనుంది. గత ఆగస్టు నెలలో శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల హైస్కూల్ ను తనిఖీ చేసిన మురళీధర్ రావు గారు 70 ఏళ్లకు పైగా సేవలందిస్తుంది వస్తున్న ఆ విద్యాలయాలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించారు. తరగతుల గదుల గోడలు మన్నికను కోల్పోయి పెచ్చులోడి వర్షపునీరు నిల్వ తో గోర దుస్థితికి చేరుకున్న తీరును విద్యార్థులు పడుతున్న బాధలను స్వయంగా తెలుసుకుని పాత బిల్డింగ్ స్థానంలో నూతన బిల్డింగ్ నిర్మాణం చేపట్టి విద్యార్థుల కష్టాలను తొలగిస్తామని హామీ అప్పుడు ఇచ్చారు. ఈ సమస్య పై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర అడవి పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ స్వయంగా దృష్టి సారించి కార్యచరణను ప్రారంభించారు ఇందుకు అవసరమైన నిధులను సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ద్వార సమీకరించి త్వరలో నూతన బిల్డింగ్ నిర్మాణ పనులను ప్రారంభించేందుకుగాను కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు జూనియర్ కాలేజ్ నిర్మాణానికి 4.5 కోట్లు హైస్కూల్ నిర్మాణానికి రూపాయలు 1.48 కోట్లుతో మొత్తం 5 కోట్ల 98 లక్షలతో నూతన భవన నిర్మాణాన్ని చేపట్టనున్నారు..... పై సందర్భాన్ని పురస్కరించుకొని 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకు అనిల్ కుమార్ ఈరోజు ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీని హై స్కూల్ ను సందర్శించి ఈ సంతోషకరమైన విషయాన్ని విద్యార్థులతో బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం అందించే విద్య నాణ్యతగా ఉండాలని దానికి నిదర్శనమే భవనం నిర్మాణానికి నిధులను మంజూరు చేయడం. పేద పిల్లల చదువు కోసం





రాష్ట్ర ప్రభుత్వం ఇంత శ్రద్ధాసక్తులతో పని చేస్తుందన డానికి నిదర్శనం.. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జూనియర్ కళాశాల బాలికలకు హై స్కూల్ పిల్లలకు స్వీట్లు పంపిణీ చేసిన 27 డివిజన్ కార్పొరేటర్ అనిల్ కుమార్. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ షరదాధృతి, హై స్కూల్ హెడ్మాస్టర్ అశోక్ కుమార్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తల్లిదండ్రులు, కాలేజీ లెక్చరర్స్, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.

# గీసుకొండ లో జరగబోయే రాష్ట్ర స్థాయి కోకో టోర్నమెంట్ నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్షా

### సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పక్కగా నిర్వహించాలి.......జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

జనవరి 2, ప్రభాత వార్త వరంగల్ కలెక్టరేట్ :

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం గీసుకొండ మండలంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సీనియర్స్ కోకో టోర్నమెంట్ నిర్వహణ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వ హించారు. ఈ సమీక్ష లో పాల్గొని ఏర్పాట్లు పక్క గా నిర్వహించాలని సంబంధిత అధికారులను అదేశించడమైనది. రాష్ట్ర స్థాయి కోకో టోర్నమెంట్ ను జనవరి 8 ,9 ,10, 11 తేదీలలో జరగబోయే రాష్ట్ర స్థాయి సీనియర్స్ కోకో టోర్నమెంట్ కు దాదాపు 500 మంది క్రీడాకారులు పాల్గొననున్నారని, వారికి కావలసిన మౌళిక సదుపాయాల ఏర్పాటుకు చేయుటకు డి ఆర్ ఓ విజయ లక్ష్మి, డీఈవో జ్ఞానేశ్వర్ ,గీసుకొండ ఎమ్మార్వో రియాజుద్దిన్ , జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సత్య వాణి ,వరంగల్ జిల్లా కో కో అసోసియేషన్ సెక్రటరీ ,వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ , గీసుకొండ స్పెషల్ ఆఫీసర్ సురేష్ తదితర అధికారులతో సమీక్షించి త్రాగునీటి వసతులు, శానిటేషన్, హాస్టల్ సౌకర్యం కల్పించుట తదితర అంశాల పై సమీక్షించారు. టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోటా రాంబాబు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఫైనాన్స్‌కార్పోరేషన్ ఛైర్మన్ పదవి ఎరుకలకు ఇవ్వాలి

**బచ్చన్నపేట, జనవరి 2 ప్రభాతవార్త :**

ఆదివాసి ఎరుకల తెగ ప్రజల అభివృద్ధికోసం ప్రభుత్వం గత సంవత్సరం మార్చి 14న జివొ నెం.ఎమ్ఎస్ 5ద్వారా ప్రకటించిన ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని ఎరుకల హక్కుల పోరాట సమితికే ఇవ్వాలని ఎరుకల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ఎరుకల హక్కులపోరాట సమితి బచ్చన్నపేట మండలకేంద్రంలో సమావేశం జరిగింది. గిరిజన జనాభా దామాషాప్రకారం ఆరుశాతం నుండి10 రిజర్వేషన్ సాధించాము. నేటి కాలంలో ఎరుకల హక్కుల పోరాట సమితి నిజాయితీగా నిస్వార్ధంగా ఎరుకల ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న సంఘం వైహెచ్పీఎస్ గత 27సంవత్సరాలుగా సామాజిక న్యాయం సామాజిక గౌరవం కులనిర్మూలన, రాజ్యాధికార లక్ష్యంగానే ఉద్యమాలను నిర్వహిస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయపార్టీల నేతలకు విన్నవించుకునేది ఏమిటంటే ఏకలవ్య కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్‌ను ఎరుకల హక్కుల పోరాట సమితికే ఇవ్వడం వల్ల అటు ప్రభుత్వ లక్ష్యం ఇటుఎరుకల ప్రజల అభివృద్ధి ఏకకాలంలో జరుగుతుందన్నారు. ఏకలవ్య కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ వెంటనే పాలకమండలి ఏర్పాటు చేసి 500కోట్ల బడ్జెట్ కేటాయించి వైహెచ్పీఎస్ సంఘ సభ్యులకే పాలకమండలిలో అవకాశం కల్పించాలని, అదేవిధంగా ఆదివాసి ఎరుకల అభివృద్ధికోసం పాలక మండలితోపాటు 500కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఆదివాసి ఎరుకల కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ల్యాండ్ పర్చేస్‌కింద భూమిలోని నిరుపేద ఎరుకల కుటుంబాలకు మూడెకరాల సాగు భూమి ఇవ్వాలని, పందుల పెంపకానికి ప్రతి కుటుంబానికి 20గుంటల ప్రభుత్వ భూమిని కేటాయించి షెడ్డు నిర్మించాలని, కులవృత్తి కోల్పోయిన ప్రతి ఆదివాసి ఎరుకల కుటుంబానికి వలస పోకుండా బ్యాంకుతో సంబంధం లేకుండా నేరుగా రూ.10లక్షల రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూరాకుల రవి, మానుపాటి నరసింహులు (యాదగిరి), కూరాకుల సుభాష్, బొలుగుల యాదగిరి, కూరాకుల ప్రభాకర్, కూరాకుల మంగయ్య, కూరాకుల చంద్రయ్య, కూరాకుల తమ్మయ్య, కూరాకుల ఉప్పలయ్య, మానుపాటి రాజు, మానుపాటి ఉప్పలయ్య పాల్గొన్నారు.



# మల్కాపూర్ అభివృద్ధికి ఎమ్మెల్యే కడియం గ్రీన్‌సిగ్నల్..

**- కడియంకు కృతజ్ఞతలు తెలిపిన పొలపెల్లి రంజిత్‌రెడ్డి**

**చిల్పూర్, జనవరి 2 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మల్లన్నగండి నుండి మల్కాపూర్ గ్రామానికి వచ్చే వానాకాలంలోగ గోదావరి జలాలు అందిస్తానని అన్నారు. ఈసందర్భంగా దానికి సంబందించిన పంపుహౌస్, పైప్‌లైన్ పనులను నాలుగు రోజులలోనే ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. మల్కాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. మల్కాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24గంటలు పని చేసే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీఇచ్చారు. అసంపూర్తిగా ఉన్న మహిళా కమ్యూనిటీ హాల్ పనులను ఎంపీ నిధులతో పూర్తి చేస్తానని తెలిపారు. అలాగే 500మీటర్ల సిసిరోడ్డు పూర్తి చేస్తానని దానికి సంబందించిన పనుల వివరాలను అందించాలని తెలిపారు. మల్కాపూర్ గ్రామానికి ఈ సంవత్సరం 100ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇస్తానన్నారు. ఎలాంటి విమర్శలకు తావు లేకుండా 100మంది అర్హులైన లబ్ధిదారులను



ఎంపిక చేయాల్సిన బాధ్యత గ్రామస్తులదేనని తెలిపారు. మిగతా పనులను కూడా సంబంధిత అధికారులతో అంచనాలు సిద్ధం చేయించి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసుకుందామని [illegible]. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలో నియోజకవర్గంలో పర్యటించానున్నారని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎంస్పెషల్ ఫండ్స్ ఇస్తానన్నారని, ఆ నిధులతో వీలైనంత తొందరలోనే చెప్పిన పనులను పూర్తి చేసే బాధ్యత నాదని ఎమ్మెల్యే హామీఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు పోలాపెల్లి రంజిత్‌రెడ్డి, గ్రామప్రజలు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు.

# సావిత్రిభాయ్ పూలే జన్మదినాన్ని

**మహిళాఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడంపట్ల హర్షం**

**-టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు**

**జనగామ టౌన్, జనవరి 2 ప్రభాతవార్త :**

సావిత్రిభాయ్ పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడంపట్ల టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ చదువులతల్లి సావిత్రి భాయ్ పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఎంతోకాలంగా డిమాండ్ చేస్తూ , ప్రతి సంవత్సరం అనేక చోట్ల కార్యక్రమాలు నిర్వహిస్తూవస్తుందని, నూతన ప్రభుత్వం సావిత్రి భాయ్ పూలే విద్యారంగానికి చేసిన కృషిని, మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సమాజంలో మహిళావిద్య కొరకు అనేక ఛీత్కారాలను ఎదుర్కొని, మొక్కవోని ధైర్యంతో మహిళాభ్యున్నతికి కృషి చేసిన వారి జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంపట్ల హర్షం ప్రకటిస్తున్నామన్నారు. ఇదినిజంగా మహిళాభ్యున్నతి కోసం కృషిచేసిన వారికి గుర్తింపు నివ్వడమే నని, ఈసందర్భంగా ప్రభుత్వానికి అభినందనలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మడూరి వెంకటేష్, జిల్లా కార్యదర్శి కృష్ణ, కృష్ణమూర్తి కనకయ్య, వనం నర్సింహులు, ఆగయ్య, ఉప్పలయ్య, నర్సింహులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌నాయకుల ఆధ్వర్యంలో కొమ్మూరి జన్మదినవేడుకలు

**బచ్చన్నపేట, జనవరి 2 ప్రభాతవార్త :**

మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాప్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్‌పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానుల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాప్‌రెడ్డి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా కొమ్మురి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ, చేర్యాల వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ నల్లనాగుల వెంకటాచారి, పట్టణ అధ్యక్షుడు మహత్మచారి, యూత్ అధ్యక్షుడు ఎద్దుహరిష్, నాయకులు జంగిటి విధ్యానాథ్, నల్లగోని బాలకిషన్, నిడిగోండ శ్రీనివాస్, రాములు, వేముల వెంకట్ మసూద్, జ్యోతి బాస్కర్, గొలిబుచ్చిరాజు, జిల్లా సందీప్, ఆముదాల మల్లారెడ్డి, గుర్రపు బాలరాజు, అబ్బాల ఆగయ్యగౌడ్, గిద్దల రమేష్, గీస సతీష్, గాలి కృష్ణ, నిమ్మ కరుణాకర్ రెడ్డి, కర్రె నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# జిల్లాలో ఘనంగా కొమ్మూరి జన్మదిన వేడుకలు

**జనగామ, జనవరి 2 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా వ్యాప్తంగా డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆయా మండలాలు, గ్రామాల్లో జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా నిర్వహించారు.



ఈసందర్భంగా జనగామ పట్టణంలోని 15వ వార్డులోని సంజయ్‌నగర్‌లో కాంగ్రెస్ నాయకులు సిద్ధం శివకుమార్ ఆధ్వర్యంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కేక్ కట్‌చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జనగామ జిల్లా, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా జనగామ పట్టణంలో బ్లడ్‌బ్యాంక్ కేంద్రాలు నిర్వహించడంతోపాటు పండ్లు పంపిణీ కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొమ్మూరి జన్మదిన వేడుకలు

**తరిగొప్పుల, జనవరి 2 ప్రభాతవార్త :**

జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వగలబోయిన యాదగిరి



ఆధ్వర్యంలో గురువారం మండలకేంద్రంలో కేక్ కట్‌చేసి అనాథ ఆశ్రమంలో పండ్లుపంపిణీ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ నిరంతరం ప్రజా శ్రేయస్సు, అభివృద్ధికై పాటుపడే శ్రామికుడు, అనితర సాధ్యుడు కొమ్మూరిప్రతాప్‌రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు అర్జుల పోషిరెడ్డి, ఇంద్రారెడ్డి, చిలివేరు సంపత్, మంద చంద్రయ్య, కల్వరాజు, ఎర్రవెల్లి పోచయ్య, గోరంతల వీరన్న, పండుగ కనకయ్య, అరుణ్ రెడ్డి, యాదగిరి,ఎడ్ల నవీన్ ,కత్తుల సాయిరెడ్డి, సదయ్య, లుక, థామస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరిని సన్మానించిన జింగిటి

**పాలకుర్తి, జనవరి 2 ప్రభాతవార్త :**

మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జింగిటివిద్యనాథ్ గురువారం మర్యాదపూర్వం కలిసి శాలువాకప్పి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జింగిడి విద్యనాథ్ సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.



## పెంచిన సివిల్ సప్లయిస్ హమాలీ కూలీల రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలి

**నర్సంపేట, జనవరి 2, ప్రభాతవార్త**

పెంచిన సివిల్ సప్లయిస్ హమాలీల కూలీ రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. గురువారం నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ముందు సివిల్ సప్లయిస్ హమాలీ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఆర్డీవో కార్యాలయం సూపరిండెంట్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ సప్లయిస్ కమీషనర్ ఆధ్వర్యంలో జరిగిన చర్యలో హమాలీ కార్మికులకు పెంచిన కూలీ రేట్ల ఒప్పందం అమలు చేసి జీవోను ఇప్పటి వరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తూ కార్మికుల పట్ల వివక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ జీవోను విడుదల చేయడం లేదన్నారు. పెరిగిన రేట్లకు అనుగుణంగా పెంచిన జీవోను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా కార్యదర్శి చింతకింది కుమార్, సివిల్ సప్లయిస్ హమాలీ నర్సంపేట గోదాం కార్మికులు కొత్తగట్టు నర్సింగం, బక్కెర కిషోర్, మిట్టపల్లి వమేందర్, మాట్ల రవి, కుమారస్వామి, ముద్రబోయిన మహేందర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయులకు దిక్సూచిగా డైరీలు: ఎంఈవో సారయ్య

**నర్సంపేట, జనవరి 2, ప్రభాతవార్త**

ఉపాధ్యాయులకు దిక్సూచిగా డైరీలు, క్యాలెండర్లు ఉపయోగపడుతాయని ఎంఈవో కొర్ర సారయ్య అన్నారు. నర్సంపేట పట్టణంలోని ఎమార్సీలో గురువారం డిటిఎఫ్ డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్వీసులకు సంబంధించినటువంటి వాటిని వివరంగా డైరీ రూపంలో పొందుపరచడం జరిగిందన్నారు. నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చిన వారితో పాటు ప్రతి ఉపాధ్యాయునికి, జీవోల పట్ల అవగాహన ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దార్ల రవీందర్, జిల్లా కార్యదర్శి కూనమల్ల కొమ్మాలు, మండల అధ్యక్షులు ఎస్కే సర్దార్, మండల నాయకులు కొర్ర రమేష్, నందగోపాల్, గోపాల్‌రావు, జెట్టి రవి, శోభన్‌కుమార్, మర్ద వెంకటేశ్వర్లు, వీరేందర్, బోగోజు వెంకటేశ్వర్లు, మురళి తదితరులు పాల్గొన్నారు.



## డీటీఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

**నెక్కొండ, జనవరి 2, ప్రభాతవార్త**

మండలంలోని జడ్పిహెచ్‌ఎస్ సూరిపల్లి పాఠశాలలో డీటీఎఫ్ డైరి, క్యాలెండర్‌ను డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బీ.జాన్‌నాయక్ ఆవిష్కరించారు. సర్వ శిక్ష అభియాన్‌లో కాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్నటువంటి కేజీబీవీ ఉపాధ్యాయులు, మండల విద్యావనరుల కేంద్రము, ఇతర జిల్లా, రాష్ట్ర కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు గత 27 రోజులుగా వారి సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న కారణంగా వారి స్థానంలో ఇతర ఉపాధ్యాయులను, ఉద్యోగులను నియమించడం సరికాదని వెంటనే సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల యొక్క న్యాయమైన సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు బత్తుల పరమేశ్వర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు వృత్తి నిబద్ధతతో పని చేయాలని, సమయపాలన పాటించాలని ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులను ప్రభుత్వం కల్పించినందుకు విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ.బాలాజీ, కుమారస్వామి, యాదగిరి, రేణుక, సత్యనారాయణ, పండరి బాయి, నాగేశ్వరారవు, కిరణ్, కిషన్‌రావు, శంకర్, ప్రభాకర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## వయో వృద్దులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**చెన్నారావుపేట, జనవరి 2, ప్రభాతవార్త**

వయసు పైబడిన వారంతా నిరంతరం తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. చెన్నారావుపేట గ్రామంలో గురువారం వయోవృద్దులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వారందరికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. రోజువారి పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. ఏమాత్రం ఆరోగ్యం బాగులేకున్నా వెంటనే ప్రభుత్వం ఆసుపత్రులకు వచ్చి వైద్య సేవలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో బద్రి, వైద్య సిబ్బంది పుష్పలీల, సురేందర్, సారియా తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మెపా నాయకులు

**ఖానాపురం, జనవరి 2, ప్రభాతవార్త**

మండలంలోని బుదరావుపేట గ్రామానికి చెందిన చాగంటి వీరయ్యముదిరాజ్ అస్తమా సంబంధిత వ్యాదితో బాధపడుతూ మృతిచెందగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ మృతుడి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. మృతిపట్ల వారు ప్రగాడ సానుభూతి వ్యక్తం చేసి మౌనం పాటించారు. ఈ పరామర్శలో అల్లాడి అజయ్‌ముదిరాజ్, శాగంటి సురేష్–అరుణ, షాగంటి అశోక్–స్వరూప, పూలమ్మ, శిరీషతో పాటు బుదరావుపేట గ్రామ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు మంజూరి చేయాలి

**దుగ్గొండి, జనవరి 2, ప్రభాతవార్త**

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరి చేయాలని పిఆర్‌టియు టిఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోలోజు బిక్షపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో గురువారం విరామ సమయంలో పిఆర్‌టియు టిఎస్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకీకృత సర్వీస్ నిబంధనలు రూపొందించాలన్నారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే ప్రవేశపెట్టాలన్నారు. సమగ్ర శిక్షా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వాంకుడోతు వీరన్న, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సుశీల, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాడి సుదర్శన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎస్‌కే.అహ్మద్‌పాషా, జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్, జిల్లా కార్యదర్శి రఘుపతి, మండల కార్యదర్శి బానుమూర్తి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు

**దుగ్గొండి, జనవరి 2, ప్రభాతవార్త**

రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని నర్సంపేట అర్టికల్చర్ అధికారి జ్యోతి అన్నారు. మండలంలోని తొగర్రాయి దేశాయిపల్లి, లక్ష్మీపురం, గోపాలపురం, గ్రామాల్లో గురువారం బంతితోట, అరటి, మిరప ఫామాయిల్ తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వ్యవసాయం సాగు చేసే ముందు వ్యవసాయ అధికారులతో సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. విత్తనాలు నాటే ముందు మంచి విత్తనాలు ఎంపిక చేసుకొని విత్తితే అధిక దిగుబడులు వస్తాయన్నారు. రైతులు తక్కువ పెట్టుబడి పెట్టి అధిక దిగుబడులు సాధించాలన్నారు. రైతులు బంతితోటలు సాగు చేస్తే మేలైన పంటలు వస్తాయన్నారు. మిర్చితోటలో పసుపు పల్లెలు పెట్టారు. రైతులు పండ్లు, కూరగాయల తోటలు సాగు చేయాలన్నారు. పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



# కొత్త గనులు వస్తేనే సింగరేణి మనుగడ

**కార్మికుల సొంతింటి కలను నెరవేర్చే దిశగా చర్చలు**

**గుర్తింపు సంఘంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం**

**ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్**

*భూపాలపల్లి, జనవరి 02, ప్రభాతవార్త*

2035 వరకు పాత గనులు మూతపడే అవకాశం ఉందని సింగరేణిలో నూతన గనులు రాకుంటే మనుగడ ప్రశ్నార్థకమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి కొరిమి రాజ్ అన్నారు. గురువారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే5 ఇంక్లైన్ గని ఆవరణలో ఏఐటీయూసీ గని ఫిట్ సెక్రెటరీ దొర్నాల తిరుపతి అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ గేట్ మీటింగ్ కు ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో ప్రస్తుతం ఉన్న పాత బావులు 2035 వరకు పనిచేస్తాయని ఆ తర్వాత నూతన



గనులు రావలసిన అవసరం ఉందన్నారు. ఈ విషయంపై యాజమాన్యంతో చర్చించి నూతన గనుల ఏర్పాటుకు కోరడం జరిగిందన్నారు. కార్మికులకు మా సంఘంఇచ్చిన హామీలను యాజమాన్యంతో స్ట్రక్చర్ మీటింగ్లలో మాట్లాడి ఇచ్చిన ప్రతి హామీని పరిష్కరిస్తామని అన్నారు. అదేవిధంగా సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు కోసం ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకు వెళ్ళమని, కార్మికుల సొంత ఇంటి చిరకాల కోరిక నెరవేరుస్తామని అన్నారు. అదేవిధంగా సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ విషయంలో కోలిండియాలో 9వ వెజ్ బోర్డు చార్చలలో ఒప్పందాలు జరిగాయని కోల్ ఇండియాలో ఇప్పటికే కంపెనీ పేర్సుక్లర్ పై న ఇన్కమ్ టాక్స్ కంపెనీ రాయితి కల్పిస్తుందని, సింగరేణి కార్మికులకు కూడా మన కంపెనీ ఇన్కమ్ టాక్స్ పైన రాయితి కల్పించాలని యాజమాన్యాన్ని కోరడం జరిగిందన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న మారుపేర్ల విషయంలో స్ట్రక్చర్ మీటింగ్ లో మాట్లాడి ఆ సమస్య పరిష్కరిస్తామని ఈ సందర్భంగా రాజ్ కుమార్ తెలిపారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార దిశలో మా ఏఐటీయూసీ కార్మిక సంఘం ముందు ఉంటదని కార్మికులంతా ఏఐటీయూసీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, ఎండి ఆసిఫ్ పాషా, రవికుమార్, వి మల్లికార్జున్, యు కుమారస్వామి, ఎన్ నాగేంద్రబాబు, వి రాజేందర్, జి తిరుపతి, పి నారాయణమూర్తి, వి ఆంజనేయులు, నాయక్, ఐ ప్రకాష్, కే తిరుపతిరెడ్డి, భీమ,చుక్కన్న, బి రాయమల్లు, జె.రాజు, పి సమ్మిరెడ్డి, టి రమేష్, బి శ్రీనివాస్, ఎం ప్రవీణ్, సిసిందర్, వి రాజు, చందు, రామచందర్, కృష్ణ, కత్తెరసాల తదితరులు పాల్గొన్నారు.

# రూ.లక్ష,75 వేల ఎల్ఓసి చెక్ అందజేసిన ఎమ్మెల్సీ సిరికొండ

*గణపురం జనవరి 2 ప్రభాతవార్త*

గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన చిదురపు రవీందర్ అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చిదురపు రవీందర్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి రూ. లక్ష 75 వేల ఎల్ ఓ సి చెక్కును రవీందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ కుటుంబ సభ్యులు మధుసూదనచారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# గ్రామాల అభివృద్దే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర రావు**

*గణపురం ప్రభాతవార్త*

గ్రామాల అభివృద్దే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే గండ్ర పర్యటించి పలు అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా మైలారం గ్రామంలో రూ.37.72 లక్షల ఎఫ్డీఆర్ నిధులతో ఎస్ఆర్ఎస్పి 34ఆ కాలువ శాశ్వత మరమ్మత్తు పనులను ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో రూ.8 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బుర్రకాయలగూడెంలో రూ.10 లక్షలతో కొత్తగా నిర్మించిన జీపీ బిల్డింగ్ ను ప్రారంభించారు. అనంతరం గణపురం లో రూ.20 లక్షలతో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సీతారాంపూర్ లో రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ నిర్మాణ పనులకు



శంకుస్థాపన చేశారు. రూ.10 లక్షలతో ధర్మారావుపేట లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బస్వరాజుపల్లిలో రూ.10 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీలో రూ.5 లక్షలతో ఈద్గా లో సీసీ ఫ్లోరింగ్, రూ.5 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి పెద్దమ్మ తల్లి దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతారాంపూర్ లో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందేలా చూస్తానని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజాప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన అన్నారు. సదరు గుత్తేదార్లు నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్ , భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, పిఏసీఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, చెల్పూర్ పిఏసీఎస్ చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి, స్వామిమాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య, చెల్పూర్ మాజీ సర్పంచ్ కొత్త పద్మ వెంకన్న ,మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, మామిళ్ల మల్లికార్జున గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, తాళ్లపల్లి భాస్కరరావు, కావాటి రవీందర్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, మాజీ ఎంపిటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, బోనాల రాజమౌళి ,గణపురం పట్టణ అధ్యక్షుడు ఒరుగంటి కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# సైక్లింగ్ క్రీడాకారులకు కొత్త జెర్సీలను అందజేసిన ఎమ్మెల్యే గండ్ర

*గణపురం జనవరి 2 ప్రభాతవార్త*



మండలం చెల్పూర్ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు ఈనెల 28, 29 తేదీలలో సీఎం కప్ 2024 లో భాగంగా రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలో పాల్గొన్న క్రీడాకారులకు భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు కొత్త జెర్సీలను అందజేశారు. అదేవిధంగా రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలో క్రీడాకారులకు కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటుచేసి ,ప్రోత్సహించిన డివైస్ఓ చిర్ర రఘుకు క్రీడాకారులు ధన్యవాదాలు తెలిపారు. సైక్లింగ్ అసోసియేషన్ కోశాధికారి మల్యాలపురం సాంబరాజు ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ చేతుల మీదుగా క్రీడాకారులకు ప్రశంసా పత్రం, షీల్డ్ అందించారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పవనసుత, అజయ్, అక్షయ, రవళి, పూజిత, గణపురం ఆదర్శ మోడల్ పాఠశాల లోని విద్యార్థులు పసునుటి అభిరాం, సిద్దార్థ లను ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

# టిఎన్జిఓ క్యాలెండర్ ను ఆవిష్కరించిన కలెక్టర్

*భూపాలపల్లి, జనవరి 02, ప్రభాతవార్త*



ఉద్యోగులందరూ నూతన ఉత్సాహంతో నూతన సంవత్సరంలో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని జయశంకర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం రోజున కలెక్టరేట్లో గెజిటెడ్ జిల్లా అధ్యక్షులు బూరుగు రవి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా నూతన సంవత్సర వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసి, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు కలెక్టర్ గారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ జిల్లా కార్యదర్శి ఏ దశరద రామారావు, రాష్ట్ర కార్యదర్శి ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్ కోశాధికారి అన్వర్ బేగ్ ఉపాధ్యక్షులు వంశీకృష్ణ, వేణు, అలివేలు, మురళీధర్ రెడ్డి, గౌసుద్దీన్, సత్యనారాయణ, కార్యదర్శులు, జమాలుద్దీన్, సాయికిరణ్, భార్గవ్, గోవర్ధన్, రాజ్ కుమార్, సుజాత, మాళవిక, విజయబాబు, స్వప్న, కాళేశ్వరం యూనిట్ అధ్యక్షులు రఘు, చిట్యాల యూనిట్ అధ్యక్షులు సాంబశివరావు, టిఎన్ జీవో జిల్లా నాయకులు విజయ, సమిత, పరమేశ్వర్ , గోపికృష్ణ, సుధీర్, రమేష్, శ్రీనివాస్, శ్యాంసుందర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# క్రిమిసంహారక మందు త్రాగి వ్యక్తి మృతి

*భూపాలపల్లి క్రైమ్, జనవరి 2, ప్రభాతవార్త :*



భూపాలపల్లి మండలం నాగారం గ్రామానికి చెందిన రామినేని దేవేందర్ అనే వ్యక్తి భార్యతో మద్యానికి బానిసై జీవితం మీద విరక్తి చెందిన స్థాపానికి గురై ఇంట్లో ఉన్న పురుగుల మందును గత నెల 14వ తేదీన తాగగా చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు వరంగల్ లోని ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి చనిపోయాడని మృతుడి తల్లి రామనేని నర్సమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు భూపాలపల్లి సిఐ నరేష్ తెలిపారు.

# శ్రమదోపిడికి గురవుతున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్

**-ఎస్ఎఫ్ఐ జిల్లా**

**కోకన్వీనర్ సూర్యప్రకాష్**




*బయ్యారం,జనవరి2,(ప్రభాతవార్త):*
కాంట్రాక్ట్, రెసిడెన్షియల్ టీచర్లు శ్రమదోపిడికి గురవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ సూర్యప్రకాష్ అన్నారు. గురువారం బయ్యారం మండలంలోని ఇర్సులాపురం పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందంతో కలసి సిఆర్టి ఉద్యోగుల సమ్మెకు మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ గత 20సంవత్సరాల నుండి చాలీచాలని వేతనాలతో మారుమూల గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ గిరిజన విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్నారని, గిరిజన విద్యాభివృద్ధికి సిఆర్టి టీచర్ల పాత్ర చాలా కీలకమైందని అన్నారు. సిఆర్టిలకు వెంటనే మినిమం టైం స్కేల్ ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని, సిఆర్టి టీచర్ల సర్వీసులను క్రమబద్ధీకరించాలన్నారు. మహిళా సిఆర్టిలకు వేతనంతో కూడిన 180రోజుల ప్రసూతి సెలవులు వర్తింప జేయాలన్నారు. ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన సిఆర్టిలకు 25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, 61సంవత్సరాలు నిండిన వారికి 20లక్షల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందించాలని, హెల్త్‌కార్డు సౌకర్యం కల్పించాలన్నారు. వారి డిమాండ్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని లేనియెడల సిఆర్టి ఉద్యోగులతో కలసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ వాలునాయక్, లాలయ్య, అంజయ్య, నాగేశ్వర్, రామయ్య, వెంకటేశ్వర్లు, భూక్య రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం



## ఇల్లందు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

*బయ్యారం,జనవరి2,(ప్రభాతవార్త):*



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను మండల కాంగ్రెస్ పార్టీ నేతలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బయ్యారం మండల అభివృద్ధిపై ఎమ్మెల్యేతో చర్చించారు. బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, భూక్య ప్రవీణ్‌నాయక్, తాడబోయిన ప్రభాకర్‌యాదవ్, వీరబోయిన సంపత్, రాసమల్ల నాగేశ్వర్‌రావు, తమ్మిసెట్టి వెంకటపతి, కందుకూరి ప్రదీప్, సుధాకర్‌రెడ్డి, చెరుకుపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో మధ్యాహ్న భోజనం

*మహబూబాబాద్ రూరల్,జనవరి2,(ప్రభాతవార్త):*




ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో దాతలు, కళాశాల సిబ్బంది సహాయంతో ఈ నెల 2నుండి 45రోజుల పాటు కళాశాలకు చెందిన విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డిపి గణేష్ తెలిపారు. గురువారం జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి సిహెచ్ మధర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచి కళాశాల ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి మధ్యాహ్న భోజనం దోహదపడుతుందన్నారు. ఉదయం 9.30 నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యార్థులు కళాశాలలో ఉండి చదువుకునే విధంగా స్టడీ అవర్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మార్చి 5న పబ్లిక్ పరీక్షలు ఉన్నాయని పరీక్షలు సమీపిస్తున్నందున కళాశాల అధ్యాపక బృందం, దాతల సహాయంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కళాశాలలో మెరుగైన ఫలితాల కోసం అధ్యాపక బృందం కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏజిఎంవో నయీమ్‌పాషా, అధ్యాపకులు షాహిద్, హసీనాబేగం, సుశీల, ఆండాలు, నాగిరెడ్డి, అప్పారావు, సురేందర్, బాలరాజు, అయేషా, సారయ్య, రమేష్, వెంకటయ్య, సమీ, సుగుణ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## టెలి మానస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సదానందం**

*మహబూబాబాద్,జనవరి2,(ప్రభాతవార్త):*




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం టెలి మానస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యక్రమాన్ని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం సూచించారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ టెలిమానస్ కార్యక్రమం అనేది బలహీన, మానసిక, ఆరోగ్య సమ్యలు ఉన్న వ్యక్తులను ధృడమైన వ్యక్తిత్వం కలవారిగా మార్చడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని 2022నుండి అన్ని రాష్ట్రాల్లో కొనసాగిస్తుందని, వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యం కలిగిన అనేకమంది సైకాలజిస్ట్‌లతో ఈ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు మానసిక స్థైర్యాన్ని మంచి అలవాట్లను, క్రమశిక్షణ గల జీవితాన్ని ఏర్పర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మగాని అరుణ్‌కుమార్, ఏజిఎంసి కోఆర్డినేటర్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ స్వాతి, పర్వీన్‌బేగం, రవి, కిరణ్, శ్రీనివాస్, రియాజ్, సురేందర్, శ్రీను, కిరణ్‌కుమార్, నవీన్‌కుమార్, నాగేశ్వరరావు, సరిత, భార్గవి, సృజన, అధ్యాపకేతర బృందం భాగ్యలక్ష్మి, లక్ష్మి, రవి, శ్రావణ్, అఫ్రోజ్, రమేష్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార సంఘాల పునర్విభజనపై వర్క్‌షాప్

*మహబూబాబాద్ టౌన్,జనవరి2,(ప్రభాతవార్త):*



జిల్లా కలెక్టరేట్‌లోని ఐడిఓసిలో గురువారం జిల్లా సహకార అధికారి ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పునర్విభజన అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, పాలక వర్గ సభ్యులు, జిల్లా సహకార శాఖ అధికారులు, డిసిసిబి బ్రాంచ్ మేనేజర్లు, డిసిసిబి ఏజిఎంలు పాల్గొని ప్యాక్స్ పునర్విభజనపై సలహాలు సూచనలు ఇచ్చారు. ఇట్టి నివేదికను డైరెక్టర్ ఫర్ కో ఆపరేషన్, రిజిస్ట్రార్ ఫర్ కో ఆపరేటివ్ సొసైటీస్ హైద్రాబాద్ వారికి నివేదించడం జరుగుతుందన్నారు.

## కాంగ్రెస్‌తోనే సొంతింటి కల సాకారం

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

*మహబూబాబాద్,జనవరి2,(ప్రభాతవార్త):*
కాంగ్రెస్ పార్టీతోనే ప్రతి ఒక్క నిరుపేదకు సొంతింటి కల సాకారం అవుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ మంజూరు కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపాలిటిలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇళ్ల నమూనా ఇల్లు కోసం ముగ్గుపోసే కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఇంటి స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఇంటి స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి బిసిలకు రూ.5లక్షలు, ఎస్సి,ఎస్టిలకు రూ.6లక్షలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకొని పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోని హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రజలు అధైర్యపడొద్దని ప్రతిపక్షాల మాటలు నమ్మి అపోహలకు పోవద్దని ఇళ్ల మంజూరి కోసం ఎవరైనా డబ్బులు అడిగితే నా నెంబర్ 8328473007కు పిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా నాయకులు, వార్డు కౌన్సిలర్లు, మండల, పట్టణ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలసిన టిజిఆర్ఎస్ఏ కమిటీ

**-టిజిఆర్ఎస్ఎ జిల్లా అధ్యక్షుడు భూక్య శ్రీరాంనాయక్**

*మహబూబాబాద్,జనవరి2,(ప్రభాతవార్త):*



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు గురువారం టిజిఆర్ఎస్ఏ కమిటీ జిల్లా అధ్యక్షుడు భూక్య శ్రీరాంనాయక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా స్వెటర్లను, దుస్తులను పంపిణీ చేశారు. జిల్లా అధ్యక్షుడు భూక్య శ్రీరాంనాయక్ మాట్లాడుతూ రాష్ట్ర జెఎసి చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన రెవెన్యూ చట్టాన్ని గ్రామస్థాయి వరకు విస్తరింప చేసి నూతన రెవిన్యూ చట్టాలను అందరికి అందుబాటులో ఉండే విధంగా కృషిచేస్తామన్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్, తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల సుధాకర్, ప్రధాన కార్యదర్శి వాంకుడోతు రాజు, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కోమల, జిల్లా జాయింట్ సెక్రటరీలు వీరన్న, శరత్ చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు నర్సయ్య, సునీల్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు భూక్య నంద, ఎర్రయ్య, ఈసి మెంబర్ జర్పుల బాధ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చికుక్కల దాడిలో నాటుకోళ్లు మృతి

*బయ్యారం,జనవరి2,(ప్రభాతవార్త):*



బయ్యారం మండలంలోని జగ్గుతండా గ్రామ పంచాయతీ పరిధిలో రైతు కొత్త సోమిరెడ్డి నాటుకోళ్ల ఫామ్‌లో నాటు కోళ్లను పెంచుతు న్నాడు. గురువారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పిచ్చికుక్కలు 60నాటుకోళ్లను కొరికి చంపినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. నాటుకోళ్లు పెంచుకుంటూ తన కుటుంబాన్ని పోషిస్తున్నానని కుక్కలు నాటుకోళ్లను చంపడంతో సుమారు 30నుండి 40వేల వరకు నష్టపోయానని ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత రైతు కోరారు. వీధుల్లో ఎక్కడ చూసినా పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని వాటికి అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

# సహకార సంఘం ఏర్పాటుకు ఎమ్మెల్యేకు వినతి

ఇనుగుర్తి,జనవరి 2, ప్రభాతవార్త

నూతనంగా ఏర్పాటైన మండలానికి వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలని కోరుతూ పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఎమ్మెల్యే డా.మురళిరాయక్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లీ సతీష్ మాట్లాడుతూ... ఇనుగుర్తి 2 టీసిలు,ఇనుగుర్తి మండలానికి విలీనమై కేసముద్రంనకు చెందిన కోమటిపల్లి 2 టీసిలు,నెల్లికుదురు చిన్ననాగారంకు చెందిన 2 టీసిలు,చిన్నముప్పారంకు చెందిన 2టీసిలు



మొత్తం 8టీసిలు ఉన్నారని,మండలానికి సహకర సంఘం లేకపోవడంతో అయా గ్రామాల రైతులు ఇబ్బందులకు గురౌతున్నందున ఈ 8టీసి సభ్యులను కలిపి నూతన ప్రాథమిక సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరిన క్రమంలో ఎమ్మెల్యే స్పందించి ఈ విషయంపై కలెక్టర్‌తోపాటు డిసిఓకు సమాచారం చేరవేస్తూ త్వరలోనే సొసైటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మెన్ గంట సంజీవరెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ అంబటి మహేందర్‌రెడ్డి,జిల్లా నాయకులు సత్యపాల్‌రెడ్డి,బైరు అశోక్,పిఎసిఎస్ డైరెక్టర్లు కొట్టం మహేందర్‌రెడ్డి,కాలేరు శివాజీ,గ్రామపార్టీ అధ్యక్షులు కామిని సురేష్,బానోతు వీరన్న,ముదిరెడ్డి శ్రీనివాస్, సునావత్ శ్రీనివాస్,గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రావిరాల వరద బాధితులకు దుప్పట్ల పంపిణీ

నెల్లికుదురు,జనవరి 2, ప్రభాతవార్త



మండలంలోని రావిరాల గ్రామ వరుధ బాదితులకు గురువారం మండల అర్‌ఎంపి,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేకరించిన విరాళాలతో అందచేసిన దుప్పట్లను అర్‌ఎంపి,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అద్యక్షులు రవీంద్రచారీ,ప్రధాన కార్యదర్శి కళాధర్‌రాజు, జిల్లా ఉపాధ్యక్షులు యాకయ్యల చేతుల మీదుగా అసోసియేషన్ సమక్షంలో అందచేసినట్లు నెల్లికుదురు అర్‌ఎంపి,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ మండల అద్యక్షులు జహీర్‌పాష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చలమల వెంకటేశ్వర్లు,మండల కోశాధికారి నగేష్,వర్కింగ్ అద్యక్షులు బొల్లు మురళి,ఉపాధ్యక్షులు హుస్సెన్,సహాయ కార్యదర్శి యాకయ్య,వినయ్,రఘుపతి,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్దలతో 41 పర్యాయములు హన్‌మాన్ చాలీసా

గార్ల, జనవరి2 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో భక్తులు గురువారం 41పర్యాయములు హన్‌మాన్ చాలీసా పారాయణం భక్తిశ్రద్దలతో నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆలయ అర్చకులు కాందూరి లక్ష్మీనారాయణ చారీలు స్వామి, అమ్మవారలకు వేదమంత్రోత్సరణాలతో అభిషేకాలు నిర్వహించి పట్టువస్త్రాలు, పూలమాలలతో ఘనంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తజన భజనమండలి జక్కుల పాండురంగారావు, భజనమండలి బృందం, భక్తులు భక్తిశ్రద్దలతో 41 పర్యాయములు హన్‌మాన్ చాలీసా నిర్వహించారు. ప్రతియేటా శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, హన్‌మాన్ చాలీసా పారాయణం నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతుందని అర్చకులు తెలిపారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదం స్వీకరించి స్వామివారి, అమ్మవారల కృపకు ప్రాప్తులైనారు. ఈకార్యక్రమంలో వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, శ్రావణి, ఉప్పల అనుప్రియ, రామభక్త మండలి జక్కుల పాండురంగారావు, బేతి వెంకటేశ్వర్లు, స్వర్ల లక్ష్మమ్మ, స్వర్ణ, కళావతి, కళావతి, రమాదేవి, సతీష్, బి. రంగారావు, పరుచూరి కనకమ్మ, మాళోత్ మాణిక్యమ్మ, లక్ష్మి, సంధ్య, ఉమా, పార్వతి, తదితరులున్నారు.

## నేడు స్వచ్ఛంద సేవానిధి ప్రారంభం

గార్ల, జనవరి2 ప్రభాతవార్త:

గణేష్ యువసేనా కమిటి ఆద్వర్యంలో శుక్రవారం గణేష్ యువసేన కమిటి స్వచ్ఛంద సేవానిధిని ప్రారంభించనున్నట్లు గణేష్ యువసేనా కమిటి గురువారం ఒకప్రకటనలో పెర్కొన్నారు. నెలకు 100రూపాయలతో భాగస్వాములు కావాలని, గణేష్ యువసేన సభ్యులు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కమిటి కోరింది. పూజించే చేతుల కన్నా సహాయం చేతు మిన్నా అని, భాగస్వాములై నెలకు మనమిచ్చే 100రూపాయలు ఆపదలో ఉన్న వారికి ఆశాజ్యోతిగా నిలుస్తాయని కమిటి పెర్కోంది.

## జిల్లాకలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిజిఆర్‌ఎస్‌ఎ

గార్ల, జనవరి2 ప్రభాతవార్త:



మహబూబాబాద్‌జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌ను కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ (టిజిఆర్‌ఎస్‌ఎ) గురు వారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్బంగా కమిటి ఆద్వర్యంలో కలెక్టర్‌కు పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టిజిఆర్‌ఎస్‌ఎ జిల్లా కమిటి ఆద్వర్యంలో చలికాలం దృష్ట్యా కలెక్టర్ చేతులమీదుగా నిరుపేద విద్యార్థులకు స్వెట్టర్లను అందించారు. టిజిటిఏ రాష్ట్రనాయకుల చేత తెలంగాణ ఉద్యోగుల సంఘాల జెఏసి చైర్మన్ లచ్చిరెడ్డి సూచనల మేరకు ఇటివల ఉమ్మడి వరంగల్‌జిల్లా నందు ఐదుజిల్లాలకు టిజిఆర్‌ఎస్‌ఎ జిల్లాకమిటిలను జెఏసిచైర్మన్ లచ్చిరెడ్డి తెలంగాణ రాష్ట్ర టిజిటిఎ కార్యవర్గ సభ్యులు, ఎన్నికైన జిల్లాల నూతన కమిటిలు, రాష్ట్రకమిటి సూచనల మేరకు జిల్లాకలెక్టర్‌ను, అదనపు కలెక్టర్‌ను, మహబూబాబాద్ ఆర్డిఓను, తొర్రూరు ఆర్డిఓ,లను కలిసి పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కమిటి సభ్యులు టిజిఆర్‌ఎస్‌ఎ కమిటి చలికాలం దృష్ట్య నిరుపేద విద్యార్థులకు దుస్తులు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్రుపాద్యక్షులు జర్పుల సుధాకర్, జిల్లా అద్యక్షులు భూక్య శ్రీరాం, ప్రధానకార్యదర్శి వాంకుడోత్‌రాజు, జిల్లా అసోసియేట్ అద్యక్షులు కోమల, జిల్లాజాయింట్ సెక్రటరి1 జర్పుల వీరన్న, జాయింట్‌సెక్రటరి2 శరత్‌చంద్ర, జిల్లా ఉపాద్యక్షులు1 యు.నర్సయ్యా, ఉపాద్యక్షులు2 సిహెచ్ సునిల్, ఆర్గనైజింగ్ సెక్రటరి1 భూక్యనందా, ఆర్గనైజింగ్ సెక్రటరీ2 ఎర్రయ్యా, ఈసి మెంబర్ జర్పుల బద్య, రవీందర్, తదితరులున్నారు.

## హమాలీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

గార్ల, జనవరి2 ప్రభాతవార్త:

హమాలీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సివిల్ సప్లయిస్, జిసిసి హమాలి వర్కర్స్ యూనియన్, జిసిసి రాష్ట్రకమిటి పిలుపుమేరకు సివిల్ సప్లైయ్ హమాలివర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆద్వర్యంలో స్థానిక గోదాం వద్ద నిర్వహిస్తున్న సమ్మె గురువారం 2వరోజుకు చేరుకుంది. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు కార్మికుల ఎగుమతి, దిగుమతుల రేట్లు 29రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు పెంచిన ధరలను ఏరియర్స్‌తో సహా చెల్లిస్తామని ప్రభుత్వం హామీచ్చి మాటతప్పిందని విమర్శించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో హమాలీసంఘం రాష్ట్రనాయకులు అంబటి వీరస్వామి, మండల నాయకులు వి.ఇస్తారి, సర్వయ్యా, ఏసు, లక్ష్మి, ముత్తయ్యా, అంజయ్యా, తదితరులున్నారు.




# తొర్రూరు వార్త

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం : బిజెపి

నర్సింహులపేట,జనవరి 2, ప్రభాతవార్త



హామీలను అమలు చేయడంలో కాంగ్రేస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని బిజేపి జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వర్‌రావు అన్నారు.గురువారం మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడంతో విసుకుచెందిన కాంగ్రేస్,బిఆర్‌ఎస్ పార్టీలకు చెందిన నాయకులు,ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెడ్తున్న సంక్షేమపథకాలకు ఆకర్షితులై మాజీ ఎంపిటీసి దాసరి వీరన్న ఆధ్వర్యంలో బిజేపి పార్టీలో చేరారన్నారు.పార్టీలో చేరిన వారిలో జాటోతు గోపి, వెంకన్న, ధర్మానాయక్, సూర్యనాయక్, నరేష్,సోమన్న,నర్సయ్యలు చేరారు.ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర నాయకులు నెహ్రునాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న,అధికార ప్రతినిధి ఇందు భారతి,మండల ప్రధాన కార్యదర్శి సతీష్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్టస్థాయికి ఎంపికైన క్రీడాకారునికి సన్మానం

చిన్నగూడూరు,జనవరి2,ప్రభాతవార్త



ఇటీవల జిల్లాలో జరిగిన సిఎం కప్ క్రీడల్లో మండలకేంద్రానికి చెందిన పులి చందు ఖోఖో క్రీడలో రాష్టస్థాయికి ఎంపికైయ్యాడు. ఈ సందర్భంగా గురువారం ఎస్సీ కాలనీలోని కమిటీ హాల్ వద్ద జైభీమ్ యూత్ నాయకులు చందును అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు బర్పటి రణదీప్, కంచనపల్లి గణేష్, సందీప్, గణేష్, దుడ్డెల గణేష్, పులి నర్సయ్యా, విజయ్, విజేందర్, రాములు, రాము తదితరులు పాల్గొన్నారు.

## పదవికి రాజీనామ చేసిన వెంకటేశ్వర్లు

చిన్నగూడూరు,జనవరి2,ప్రభాతవార్త



సిపిఐ (ఎం.ఎల్) ప్రజాపంథ,అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షునిగా పనిచేస్తున్న బండపల్లి వెంకటేశ్వర్లు గురువారం పార్టీ పదవులకు రాజీనామ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా వ్యక్తిగత కారణాల వలనే పార్టీ నుండి వైదొలుగుతున్నానని ఇక నుండి పార్టీకి, పార్టీ కార్యక్రమాలకు తనకు సంబందం లేదని తెలిపారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఏఐపికెఎంఎస్ జిల్లా కార్యవర్గం, అధ్యక్ష పదవికి రాజీనామ చేస్తున్నట్లు వెల్లడించారు.

# స్వేచ్ఛ స్వతంత్రం , ప్రత్యేక రాష్ట్రం కోసం అమరులైన ఆదివాసులకు ఘన నివాళులు

*: తుడుం దెబ్బ కొత్తగూడ జనవరి 2 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో కొమరం భీం విగ్రహం వద్ద ఆదివాసుల హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో తుడుం దెబ్బ ఆదివాసి ఉద్యోగ సంఘాల నాయకులు మల్లెల రాము, ఎంఈఓ గుమ్మడి లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ బీహార్ ఒరిస్సా రాష్ట్ర సరిహద్దుల్లో గల ఖర్సావన్ పట్టణంలో జనవరి.1.1948 వ సంవత్సరంలో ఆదివాసులకు ప్రత్యేక రాష్ట్రం కావాలని 50 వేల మంది ఆదివాసులు సభ ఏర్పాటు చేసుకున్నారు.మాకు ప్రత్యేక రాష్ట్రం కావాలని లేదంటే బీహార్ రాష్ట్రంలో కలపాలని ఆదివాసులందరూ కలిసి సభ ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఆ సభకు జైపాల్ సింగ్ ముండా రావాల్సి ఉండగా సమయం ఆలస్యం కావడంతో ప్రజలు అదుర్థ పడడంతో వారిలో భాషా సమస్యతో కొంత గందరగోళం నెలకొందన్నారు.దీనితో అసహనానికి గురైన అస్సాం రైఫిల్ పోలీసులు ఆదివాసులపై విచక్షణ రహితంగా కాల్పులకు తెగబడ్డారు.ఈ కాల్పుల్లో జలియన్ వాల్ బాగ్ కాల్పుల్లో మరణించిన వారి కంటే ఎక్కువ మంది ఆదివాసులు మరణించారని అన్నారు.ఆ కాల్పుల్లో మరణించిన ఆదివాసులకు గుర్తుగా అ స్థలాన్ని ఖర్సావన్ మృతుల సంస్కరణ స్థలంగా మార్చి పార్కుగా అభిహృద్ధి పరిచారు.అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 కీ నేటితో 18 ఏళ్ళు పూర్తి షెడ్యూల్ తెగలు ఇతర సంప్రదాయక అటవీ నివాసితుల కొరకు అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 రావడం జరిగింది. చట్టం 31.12. 2007 న అమల్లోకి వచ్చింది.చట్టం కింద పేర్కొనబడిన నియమాలు జనవరి.1.2008 లో అమలులోకి వచ్చాయి.పోడు వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసులు




డిసెంబర్.13.2005 నాటికి సాగులో ఉండాలి గిరిజనేతరులు డిసెంబర్.13.2005 నాటికి 3 తరలుగ సాగు అంటే 1930 నుండి సాగు చేసుకోవాలన్నారు.అటువంటి వారికి హక్కు పత్రం లభిస్తుందని హక్కు పత్రం వచ్చినవారు ఆ భూమిని వారసత్వం గానే అనుభవించాలి ఎటువంటి భూపదలాయింపు చేయరాదు అని చట్టం చెబుతుందన్నారు. ఉమ్మడి కొత్తగూడ మండలంలో ఆివీనీళి చట్టం పూర్తిస్థాయిలో అమలు కాక ఆదివాసులు ఇబ్బందులు పడుతున్నారు.చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంజ్ఞతుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూణెం సందీప్, ప్రధాన కార్యదర్శి, మల్లెల సారయ్య, కల్తీ వీర స్వామి, సతీష్, హరీష్, ఆదివాసీ రచయిత గుమ్మడి లక్ష్మీనారాయణ , తినిజూదితి మండల అధ్యక్షుడు వాసం కిషన్ ద్దర్,డీలర్ సిద్ధబోయిన లక్ష్మీనారాయణ,ఆదివాసీ ఉద్యోగుల సంఘ నాయకుడు, ఈసం సమ్మయ్య, సువర్ణ పాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

*గూడూరు, జనవరి 2, ప్రభాతవార్త*

ఈ విద్యాసంవత్సరంలో ఎస్ఎస్‌సి విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్‌రెడ్డి కోరారు. మండలంలోని తీగలవేణి జెడ్పీ హైస్కూల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గణిత ల్యాబ్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు పాఠశాలలో ఏర్పాటు చేసిన అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏకాగ్రతతో చదివి వార్షిక పరీక్షల్లో ప్రతి విద్యార్థి 10 జిపిఎ సాధించేవిధంగా కష్టపడాలన్నారు. విద్యార్థులు క్రమంతప్పకుండా పాఠశాలకు హాజరైనపుడు మాత్రమే ఉత్తమ ఫలితాలకు అవకాశం ఉంటుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని వ్యవహరించాలని కోరారు. ఉపాధ్యాయులు కూడా ఎస్ఎస్‌సి విద్యార్థుల పట్ల



ప్రత్యేక శ్రద్ధ చూపి క్రమంతప్పకుండా స్పెషల్ క్లాసులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఎమ్మీఓ రవికుమార్, విశ్రాంత హెచ్ఎం భిక్షపతి, హెచ్ఎంలు ఫరూఖ్, నమ్మాళ్వార్‌లతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోతుల పట్టివేతపై విశ్వకర్మసంఘం హర్షం

*గూడూరు, జనవరి 2, ప్రభాతవార్త*

గూడూరు గ్రామపంచాయతి పరిధిలో భారీ సంఖ్యలో ఉన్న కోతులను పట్టించి వాటి బెడద నుండి పట్టణవాసులను కాపాడడం హర్షణీయమని విశ్వకర్మసంఘం నాయకులు ఆనందం వ్యక్తం చేసారు. ఈమేరకు పట్టణంలోని చంద్రుగూడెంలో గురువారం నిర్వహించిన విశ్వకర్మసంఘ సమావేశంలో కోతుల బెడద నివారణకు తన స్వంత డబ్బు వెచ్చించి కృషి చేస్తున్న మాజీ వార్డు సభ్యుడు వాంకుడోతు కొమ్మాలునాయక్‌ను ఆ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. కోతుల బెడద నివారణకు స్వచ్ఛందంగా ముందుకొచ్చి కష్టపడుతున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మసంఘ నాయకులు వి వి చారి, జె



జనార్థన్, ఎ రామాచారి, శ్రీను, నరేష్‌శాస్త్రి, భీష్మాచారి, షణ్ముఖచారి, వీరాచారి, సదానందచారి, కాంతాచారిలతో పాటు కాంగ్రెస్ నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేత

*గూడూరు, జనవరి 2, ప్రభాతవార్త*

మండలంలోని గూడూరు, తీగలవేణి, అయోధ్యాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పలువురు దాతల సహకారంతో వార్షిక పరీక్షల నిమిత్తం స్టడీ మెటీరియల్ అందజేసారు. ఈమేరకు గురువారం ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాతల చేతుల మీదుగా వాటిని విద్యార్థులకు పంపిణి చేసారు. పట్టణంలోని గొల్లగూడెం ప్రాంతానికి చెందిన విశ్రాంత పిజి హెచ్ఎం చీర భిక్షపతి, విజయ దంపతుల ఆధ్వర్యంలో రూ.20వేలు వెచ్చించి ఖరీదు చేసిన స్టడీ మెటీరియల్‌ను గూడూరు బాలుర ఉన్నత పాఠశాల, తీగలవేణి ఉన్నత పాఠశాలల ఎస్ఎస్‌సి విద్యార్థులకు అందజేసారు. అదేవిధంగా మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో న్యాయవాది కోడెం శ్రీధర్ తన తండ్రి దివంగత కోడెం వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం అక్కడి హైస్కూల్‌కు చెందిన 35 మంది ఎస్ఎస్‌సి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసారు. ఈ సందర్భంగా చీర భిక్షపతి దంపతులను గూడూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇదిలా ఉండగా



తీగలవేణి పాఠశాలకు చెందిన ఎస్ఎస్‌సి విద్యార్థులకు స్పెషల్ క్లాసుల సందర్భంగా వారికి అల్పాహారం అందించేందుకు ఆ గ్రామానికి చెందిన బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి రూ.5వేలు తనవంతు సాయంగా అందజేయగా ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. స్టడీ మెటీరియల్ కార్యక్రమంలో డిఇఓ రవీందర్‌రెడ్డి, డిఎస్ఓ అప్పారావు, ఎమ్మీఓ రవికుమార్‌లతో పాటు ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయసిబ్బంది పాల్గొన్నారు.

## సదరం క్యాంపులను ఉపయోగించుకోవాలి

*గూడూరు, జనవరి 2, ప్రభాతవార్త*

ఈనెల 8 నుండి మహబూబాబాద్‌లో నిర్వహించనున్న సదరం క్యాంపులను జిల్లాలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని విహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి కోరారు. వికలాంగ నిర్ధారణ సర్టిఫికెట్లు జారీ చేసేందుకు ఈనెల 8 నుండి 22 వరకు సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు అధికారులు ప్రకటించినందున సర్టిఫికెట్లు పొందేవారు మూగ, చెవిటి, మానసిక, శారీరక వికలాంగులు మీసేవా కేంద్రాల ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. సదరం క్యాంపులకు వెళ్లేవారు తమవద్ద ఉన్న మందుల చిట్టీలతో పాటు ఎక్స్‌రే లాంటి రిపోర్టులను కూడా తమ వెంట తీసుకువెళ్లాలని కోరారు.




## కొత్తగూడ మండల కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా సాదుల రాజు, ప్రధాన కార్యదర్శిగా మైదం శ్రీనివాస్

*కొత్తగూడ జనవరి 2 ప్రభాతవార్త*



రిజిస్ట్రేషన్ గల టీయూడబ్ల్యూజే (హెచ్ 143) మండల కమిటీ ఎన్నికల మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య , కో కన్వీనర్ గాడిపెల్లి శేఖర్ ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం అనునిత్య పోరాడే ఏకైక యూనియన్ ఉందంటే అది టీ యూ డబ్ల్యూ జే ( హెచ్ 143) మాత్రమే అన్నారు. కరోనా టైంలో కరోనా తో ఉన్న జర్నలిస్టుల కు నెల,నెల వేల రూపాయలు ఇస్తూ, హాస్పటల్లో ఉన్నవారికి లక్షలు చెల్లించిన ఘనత తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ గారని అన్నారు. గౌరవ అధ్యక్షుడు : శ్రీరామ్ వెంకటేశ్వర్లు( నమస్తే తెలంగాణ), అధ్యక్షుడు గ సాదుల రాజు(సాక్షి ) ఉపాధ్యక్షుడి గ మంచికట్ల రాము (6) ప్రధాన కార్యదర్శి గ మైదం శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి) సహాయ కార్యదర్శి గ యాదగిరి కిరణ్ కుమార్(తెలుగు ప్రభ) ప్రచార కార్యదర్శి గ ముదురుకోల వెంకన్న (టీ న్యూస్) కోశాధికారి: దేవులపల్లి రాజేశ్వర్(వార్త) పలువురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనట్లు జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య ప్రకటించారు.ఈ సమావేశంలో గిగేజూరి(బీ143) కొత్తగూడ మండల సభ్యులు అందరూ పాల్గొన్నారు

## ట్రైబల్ వెల్ఫేర్ డీ డీ నూతన శుభాకాంక్షలు

*'కొత్తగూడ జనవరి 2 ప్రభాతవార్త*



గిజూగిగే గిబి రాష్ట్ర అధ్యక్షుడు వజ్జ సురేందర్ నేతృత్వంలో గురువారం నూతనంగా బదిలీ పై వచ్చిన ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ గూగులోత్ దేశిరాం నాయక్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతోషత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మహబూబాబాద్ జిల్లా కమిటీ నాయకులు అధ్యక్షులు వాసం వీరస్వామి,కార్యదర్శి డాక్టర్ బాదావత్ శోభన్ కుమార్ ,గౌరవ అధ్యక్షులు ఐలబోయిన వీరయ్య ,ఉపాధ్యక్షులు పూనమ్ పూర్ణచంద్ర రావు,సహాయ కార్యదర్శి ఇరుప బుచ్చిరాములు,సహాయ కార్యదర్శి మల్లెల శ్రీను తదితరులు ఉన్నారు

## సదరం క్యాంపులను ఉపయోగించుకోవాలి

*గూడూరు, జనవరి 2, ప్రభాతవార్త*

ఈనెల 8 నుండి మహబూబాబాద్‌లో నిర్వహించనున్న సదరం క్యాంపులను జిల్లాలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని విహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి కోరారు. వికలాంగ నిర్ధారణ సర్టిఫికెట్లు జారీ చేసేందుకు ఈనెల 8 నుండి 22 వరకు సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు అధికారులు ప్రకటించినందున సర్టిఫికెట్లు పొందేవారు మూగ, చెవిటి, మానసిక, శారీరక వికలాంగులు మీసేవా కేంద్రాల ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. సదరం క్యాంపులకు వెళ్లేవారు తమవద్ద ఉన్న మందుల చిట్టీలతో పాటు ఎక్స్‌రే లాంటి రిపోర్టులను కూడా తమ వెంట తీసుకువెళ్లాలని కోరారు.

## విద్యార్థులకు సామాగ్రి పంపిణీ

*కేసముద్రం రూరల్,జనవరి2, ప్రభాతవార్త:*

మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంకాల రాములు జ్ఞాపకార్థం మంకాల భాస్కర్ నోయల్ ఎంటర్‌ప్రైజెస్ కమిటీ సభ్యుల సహకారంతో విద్యార్థులకు బెంచీలు, షూస్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నోయల్ ఎంటర్‌ప్రైజెస్ టీం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గెజిటెడ్ అధికారి మెంబర్‌షిప్ డ్రైవ్‌ను పూర్తిచేయాలి

మహబూబాబాద్ టౌన్,జనవరి2,(ప్రభాతవార్త):



గెజిటెడ్ అధికారి మెంబర్‌షిప్ డ్రైవ్-2025ను పూర్తిచేయాలని జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం అన్నారు. గురువారం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ రఫీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఖాళీగా ఉన్న పోస్టులను నామినేటెడ్ పద్ధతిలో ఎగ్జిక్యూటివ్ కమిటీ తీర్మాణంమేరకు గూడూరు సిడిపివోగా పనిచేస్తున్న నీలోఫర్ హాజ్మ ఉపాధ్యక్షురాలిగా, ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్న డిపి గణేష్‌ను ఆర్గనైజింగ్ సెక్రటరీగా, గూడూరు ప్రభుత్వ కాలేజ్‌లో పనిచేస్తున్న చిట్టిబాబును ఆఫీస్ సెక్రటరీగా ఏకగ్రీవంగా నామినేట్ చేయడం జరిగిందన్నారు. అనంతరం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ గెజిటెడ్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గెజిటెడ్ అధికారులందరూ నూతన సంవత్సరంలో కష్టపడి పనిచేసి తెలంగాణ రాష్ట్రంలో జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచాలన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌ను, జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌ను, అదనపు కలెక్టర్‌ను, జిల్లా డియంహెచ్‌వోను, జిల్లా పంచాయతీ అధికారిని, జిల్లా ముఖ్య ప్లానింగ్ అధికారిని మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ప్రసాద్, సహ అధ్యక్షుడు శ్రీనివాస్, కోశాధికారి రాజశేఖర్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఒరవడికి శ్రీకారం

**- జిల్లా సమగ్రాభివృద్ధిలో ప్రతిఒక్కరూ తోడ్పాటునందించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



నూతన సంవత్సరంలో ప్రతిఒక్కరూ జిల్లా సమగ్రాభివృద్ధిలో తోడ్పాటునందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆకాంక్షించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్‌సింగ్‌లు, వివిధ శాఖల జిల్లాఅధికారులు, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, తహసీల్దార్ లు, వివిధ సంఘాల బాధ్యులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు తదితరులందరూ కలిసి జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు కలగాలని, ఆయురారోగ్యాలతో చేపట్టే ప్రతీపనిలో విజయవంతం కావాలని కోరుకుంటున్నానని వెల్లడించారు. ఈఏడాది మరింత మెరుగైన అభివృద్ధికి కృషి చేస్తామని, జిల్లా అభివృద్ధికి అందరూ సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు దుప్పట్లు, నోటుబుక్కులు, పెన్నులఅందజేత నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. తన వద్దకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారినుంచి పుష్పగుచ్చాలు, స్వీట్‌లకు బదులుగా దుప్పట్లు, నోటుపుస్తకాలు, పెన్నులు, జామెట్రీ బాక్సులను స్వీకరించారు. ముందుగానే కలెక్టర్ పిలుపునివ్వడంతో విశేషస్పందన లభించింది. ఈ మేరకు క్యాంపు కార్యాలయానికి వచ్చిన వారంతా ఆయా వస్తువులతో పెద్దఎత్తున వెల్లువలా తరలి వచ్చారు. వారందరి నుంచి స్వీకరించిన ఆవస్తువులను సంక్షేమ పాఠశాలలు, వసతిగృహాల విద్యార్థులకు పంపిణీ చేయవలసిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు అండగా నిలబడిన వారందరికీ జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ ఆర్డీవో వెంకన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్‌నాయక్, బీసీ సంక్షేమఅధికారి రవీందర్, జీసీడీఓ గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను నిర్దేశించుకొని అభివృద్ధిని వేగవంతం చేయాలి

**-నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో వెల్లివిరియాలి**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

నూతన సంవత్సరంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, తదితరులు జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..అధికారులు లక్ష్యాలను



నిర్దేశించుకుని అభివృద్ధిని వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమవుతూ సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు బోకేలు, పుష్ప గుచ్చాలకు బదులుగా విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పరీక్ష ప్యాడ్స్ ఇవ్వాలన్న జిల్లా కలెక్టరన సందేశం స్ఫూర్తిని నింపింది. జిల్లా అధికారులు, తదితరులు బోకేలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలువడం సహజమని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు ఇవ్వడం అ ందరినీ ఆలోచింపజేసింది. తనకు అభినందనలు తెలిపేందుకు వచ్చే వివిధ శాఖల అధికారులు, ఇతరులు బోకేలు, పూలదండలు తేవొద్దని, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ల వంటివి అందించి పేద విద్యార్థులకు చేదోవాదోడుగా నిలవాలని సూచన మేరకు జిల్లా కలెక్టర్‌ను కలిసేందుకు వస్తున్న అన్ని వర్గాల వారు నోట్ పుస్తకాలు విద్యా సామాగ్రిని అందజేశారు. త్వరలోనే విద్యార్థులకు పంపిణీ చేసేందుకు కలెక్టర్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఉద్యోగ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరోజు ప్రభుత్వ హాస్టల్లను పర్యవేక్షించాలి : కలెక్టర్

నెల్లికుదురు/నర్సింహులపేట,జనవరి 2, ప్రభాతవార్త



మండలాల్లోని అన్ని సంక్షేమ హాస్టల్లు,గురుకులాలు,కేజీబివి,ప్రభుత్వ పాఠశాలను రెవిన్యు అధికారులు ప్రతిరోజు పర్యవేశించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ రెవిన్యు అధికారులకు సూచించారు. గురువారం రెవిన్యు సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పుష్పగుచ్చాలకు బదులు హాస్టల్ విద్యార్థులకు ఉపయోగపడే చలి రగ్గలను రెవిన్యుశాఖ ఆధ్వర్యంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌లు నెల్లికుదురు కోడిచింతల రాజు, నర్సింహులపేట చప్పిడి నాగరాజుడిప్యుటి తహశీల్దార్‌లు తరంగిణి, సంజీవతోపాటు పలువురు రెవిన్యు సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజవర్గానికి నిధులు కేటాయించాలి

నర్సింహులపేట,జనవరి 2, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందించడానికిగాను అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని కోరుతూ నూతన సంవత్సరాను పురస్కరించుకుని సిఎం రేవంత్‌రెడ్డిని,ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్‌రెడ్డితో కలిసి డోర్నకల్ శాసనసభ ఎమ్మెల్యే,ప్రభుత్వ విఫ్ డా.రామచందర్‌నాయక్ సకుటుంభ సమ్మెతంగా కలుసుకుని పుష్పగుచ్చాన్ని అందచేసి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు.



# మామిడి ఎగుమతుల్లో పోటీ పడాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

జనవరి 2, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్:

మామిడి సాగులో ఆధునిక పద్ధతులు పాటించి అధిక ఉత్పత్తులు సాధించి ఎగుమతుల్లో పోటీ పడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. గురువారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వర్ధన్నపేట మండలం దమ్మన్నపేటలో శుక్రవారం జరిగే మామిడి రైతుల అవగాహన కార్యక్రమంపై వండ్ల మార్చంటస్, మార్కెటింగ్ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులతో జరిగిన సన్నాహక సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిలాలోని



ముఖ్యంగా వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి మండలాల్లో మామిడి పంట పండించే రైతులు ఉన్నందున నాణ్యమైన సాగు పొందేలా వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవనాల అధికారుల ద్వారా రైతుల్లో చైతన్యం కల్పించాలన్నారు. మామిడిలో నాణ్యత ప్రమాణాలు పెంపొందించడం మరియు ఎగుమతికి ఉండే విధంగా పాటించవలసిన యాజమాన్య పద్ధతుల పై సదస్సులో శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించనున్న దృష్ట్యా మామిడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, ఏ ఎం సి కార్యదర్శి నిర్మల, హార్టికల్చర్ అధికారి రాకేష్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఫ్రూట్ మార్చంట్ అధ్యక్షులు వెల్ది సాంబయ్య, ట్రేడర్స్ తదితరులు పాల్గొన్నారు.